వాయిస్ ఆఫ్ ప్రజలు
TGTEL/25/A2649
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, ఫిబ్రవరి 18, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బంగ్లాదేశ్ ప్రధానిగా తారిఖ్ రహ్మాన్ ప్రమాణం



బంగ్లాదేశ్ కొత్త ప్రధానిగా బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ(బీఎన్‌పీ) అధినేత తారిఖ్ రహ్మాన్ మంగళవారం ప్రమాణం చేశారు. దశాబ్దాల పాటు షేక్ హసీనా, ఖలేదా జియాల ఆధిపత్యంలో బంగ్లాదేశ్ రాజకీయాలు సాగగా మొదటిసారి ఎన్నికల్లో ఓ కొత్త వ్యక్తి పోటీచేసి ప్రధానిగా ప్రమాణం చేయడం చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఖలీదా జియా కుమారుడైన తారిఖ్ రహ్మాన్ 17 ఏండ్ల ప్రవాస జీవితాన్ని ముగించుకుని గత ఏడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు తిరిగిరావడమే గాక తన తల్లి మరణానంతరం పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి ఎన్నికల్లో పార్టీని విజయ తీరానికి చేర్చారు.

# భారత్‌ఫ్రాన్స్ బంధం మరింత బలం

- మోదీమాక్రాన్ భేటీలో 21 కీలక ఒప్పందాలపై సంతకాలు
- రక్షణ నుంచి టెక్నాలజీ దాకా సహకారం విస్తరణకు నిర్ణయం
- ప్రపంచ అస్థిర పరిస్థితుల్లో ద్వైపాక్షిక బంధం బలోపేతంపై దృష్టి
- ఇన్నొవేషన్, ఇంధనం, ఆరోగ్య రంగాల్లో కొత్త భాగస్వామ్య రోడ్‌మ్యాప్
- సంయుక్త ప్రాజెక్టులు, పెట్టుబడులకు కొత్త దిశగా ముందడుగు



ముంబై: భారత్, ఫ్రాన్స్ సంబంధాలు మరింత విస్తృత దిశగా సాగుతున్న నేపథ్యంలో ఇరు దేశాలు తమ ద్వైపాక్షిక బంధాన్ని ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యంగా మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అస్థిర పరిస్థితుల నడుమ పరస్పర సహకారాన్ని అన్ని కీలక రంగాల్లో పెంపొందించుకోవాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చల్లో స్పష్టమైన అవగాహన ఏర్పడింది. రక్షణ, వర్తకం, అరుదైన ఖనిజాలు, అధునాతన సాంకేతికత వంటి విభిన్న రంగాల్లో భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు ఇరు దేశాలు కట్టుబడ్డాయి. ఈ దిశగా రక్షణ, అత్యాధునిక టెక్నాలజీ, సంప్రదాయేతర ఇంధన వనరులు, ఆరోగ్య రంగాలకు

(మిగతా 2వ పేజీలో)




# జీవ విజ్ఞాన హబ్‌గా హైదరాబాద్‌కు గ్లోబల్ గుర్తింపు

- 'బయో ఆసియా2026' సదస్సుకు ఘన ప్రారంభం
- పెట్టుబడులు, ఆవిష్కరణలకు సీఎం రేవంత్ పిలుపు
- వ్యాక్సిన్ రాజధాని నుంచి లైఫ్ సైన్సెస్ కేంద్రంగా దిశ
- జీనోమ్ వ్యాలీ, గ్రీన్ ఫార్మా సిటీ విస్తరణపై దృష్టి
- జీసీసీలు, పరిశోధన కేంద్రాల స్థాపనకు ఆహ్వానం
- భవిష్యత్ ఆర్థిక లక్ష్యాల్లో కీలక రంగంగా జీవ విజ్ఞానం

హైదరాబాద్ : హైదరాబాద్ ఇప్పటికే ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా గుర్తింపు పొందిందని, సమిష్టి కృషితో దీనిని ప్రపంచ జీవ విజ్ఞాన రాజధానిగా తీర్చిదిద్దవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం, కంపెనీలు, నిపుణులు, ప్రజలు కలిసి పనిచేస్తే తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో అగ్రస్థానానికి చేరుకుంటుందని ఆయన పిలుపునిచ్చారు. హైటెక్స్‌లో నిర్వహించిన 'బయో ఆసియా2026' సదస్సు ప్రారంభోత్సవంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. 23 ఏళ్ల క్రితం బయో ఆసియా ప్రారంభమైన సమయంలో హైదరాబాద్‌కు

(మిగతా 2వ పేజీలో)



ప్రత్యూష కేసులో తుది తీర్పు..

## సిద్ధార్థ్‌రెడ్డికి జైలు శిక్ష అమలు

- సుప్రీం కీలక తీర్పు, అప్పీల్ కొట్టివేత
- 4 వారాల్లో లొంగిపోవాలని ఆదేశాలు
- 'మ్యూచువల్ సూసైడ్ ప్యాక్ట్'లో ఐ బతికిన వాడిదే బాధ్యత అని స్పష్టం
- హత్య, అత్యాచారం జరగలేదని కోర్టు వ్యాఖ్య



నేటి నుంచి యాదగిరి క్షేత్రంలో

## వార్షిక బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట: గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రధానాలయం సర్వం సిద్ధమైంది. బుధవారం నుంచి ఈనెల 28వ తేదీ వరకు 11 రోజులపాటు ఉత్సవాల నిర్వహణకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# తెలంగాణ గౌరవం కోసం పోరాట స్ఫూర్తి: కేటీఆర్

- తెలంగాణ అస్తిత్వాన్ని ప్రశ్నించే వారికి చరిత్రే సమాధానం ఇస్తుందని వ్యాఖ్య
- ఉద్యమాల్లో త్యాగాలు చేసిన వారికే జాతి భావం అర్థమవుతుందని స్పష్టం
- కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడిన కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహణ
- భారీ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో వేడుకల్లో పాల్గొన్న నాయకులు



హైదరాబాద్: తెలంగాణ గౌరవం, అస్తిత్వం కోసం పోరాడిన వారే నిజమైన పోరాట స్ఫూర్తి కలిగినవారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. తెలంగాణ జాతి గౌరవాన్ని ప్రశ్నించే వారికి చరిత్రే సముచిత సమాధానం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. జాతి అంటే ఏమిటో ఉద్యమాల్లో లాఠీ దెబ్బలు తిన్నవారికి, జైలు జీవితాన్ని చూసినవారికి, త్యాగాలు చేసినవారికే నిజంగా అర్థమవుతుందని అన్నారు. ఉద్యమాల అనుభవం, ఆత్మగౌరవ పోరాటంలో నడిచిన వారికే తెలంగాణ అస్తిత్వం యొక్క విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. మంగళవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె. చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో 72 కిలోల భారీ కేక్‌ను కేటీఆర్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఇటీవలి రాజకీయ విమర్శల నేపథ్యంలో కేసీఆర్‌పై వచ్చిన వ్యాఖ్యలకు ప్రత్యక్షంగా పేరెత్తకుండా స్పందించారు. తెలంగాణ చరిత్రను, ఉద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడే వారికి జాతి గౌరవం విలువ ఎలా తెలుస్తుందన్నారు. కొంతమంది ఆనవాళ్లు చెరిపేస్తామని మాట్లాడుతున్నారని, జాతి గౌరవంపై ఎవరు పడితే వారు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అయితే కేసీఆర్

(మిగతా 2వ పేజీలో)

## ప్రజాభవన్ ఎదుట జాగృతి నేతల ధర్నా

ఎన్నికల హామీల అమలు కోరుతూ కవిత ఆధ్వర్యంలో ముట్టడి

మహిళలకు ఇచ్చిన వాగ్దానాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జాగృతి




## దానం అనర్హత పిటిషన్‌పై నేడు స్పీకర్ విచారణ

ఫిరాయింపుల ఆరోపణలపై సభాధ్యక్షుడి ముందుకు కేసు

కడియం శ్రీహరి పిటిషన్‌పై రేపు విచారణ





## ఉపాధి దగ్గరే పేదలకు ఇళ్లు.. ఇందిరమ్మ గృహాలకు కొత్త విధానం

- బస్తీల్లోనే భారీ గృహ సముదాయాల నిర్మాణానికి సర్కారు నిర్ణయం
- దూర ప్రాంతాలకు వెళ్లేందుకు నిరాసక్తతే విధాన మార్పుకు కారణం
- క్యూర్ ప్రాంతాల్లో స్థలాల గుర్తింపు, నివేదికకు ఆదేశాలు
- అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పూర్తి పై దృష్టి
- బోగస్ లబ్ధిదారుల గుర్తింపు, అర్హులకు ప్రాధాన్యం

హైదరాబాద్: బస్తీలు, మురికివాడల్లో ఇరుకు గదుల్లో నివసిస్తున్న నిరుపేదలకు వారు జీవనోపాధి పొందుతున్న ప్రాంతాల్లోనే భారీ భవన సముదాయాలు నిర్మించి ఇళ్లను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ పథకం కింద ఈ గృహ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కొన్నివరకు దూర ప్రాంతాల్లో ఉండటం వల్ల లబ్ధిదారులు అక్కడికి వెళ్లేందుకు ఆసక్తి చూపకపోవడం నేపథ్యంలో ఈ విధాన మార్పు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తూ ఉపాధి పొందుతున్న ప్రాంతాల్లోనే ఇందిరమ్మ మోడల్ కాలనీలు, భారీ గృహ సముదాయాలు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని మురికివాడల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పూర్తి, పూర్తయిన ఇళ్ల కేటాయింపు వంటి అంశాలపై సచివాలయంలో మంత్రులు సమీక్ష నిర్వహించారు. గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజహరుద్దీన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో గతంలో నిర్మించిన సుమారు 42 వేల ఇళ్లలో సగం మంది మాత్రమే

(మిగతా 2వ పేజీలో)

# భారత్‌ఫ్రాన్స్ బంధం మరింత బలం

సంబంధించిన మొత్తం 21 కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఫ్రెంచ్ రక్షణ సంస్థ సఫ్రాన్ సంయుక్తంగా భారత్‌లో హమ్మర్ క్షిపణుల తయారీ, ఇరుదేశాల సైన్యాల్లో పరస్పరం అధికారుల నియామకం వంటి అంశాలు కూడా ఈ ఒప్పందాల్లో చోటు చేసుకున్నాయి. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా భారత్‌కు వచ్చిన మాక్రాన్‌తో మంగళవారం సాయంత్రం మోదీ ముంబైలో సమావేశమై పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. భారత్‌ఫ్రాన్స్ బంధాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో జరిగిన ఈ చర్చల అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రపంచం ప్రస్తుతం అస్థిర దశలో ఉన్నదని ప్రధాని మోదీ పేర్కొంటూ, ఇలాంటి సమయంలో స్థిరత్వ స్థాపనలో భారత్, ఫ్రాన్స్ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫ్రాన్స్ నైపుణ్యం, భారత వనరులు కలిసి పనిచేస్తే అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలు ఎప్పటినుంచీ ప్రత్యేకమైనవేనని, ఇప్పుడు అవి మరింత బలపడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఫ్రాన్స్ భారత్‌కు అత్యంత పురాతన వ్యూహాత్మక భాగస్వాముల్లో ఒకటని గుర్తు చేసిన మోదీ, తాజా భేటీ ద్వారా ఈ బంధం కొత్త దిశగా అడుగులు వేస్తోందన్నారు. పరస్పర విశ్వాసం, ఉమ్మడి దృష్టితో ఇరు దేశాలు ముందుకు సాగనున్నాయని, ఇది కేవలం వ్యూహాత్మక సంబంధం మాత్రమే కాకుండా ప్రపంచ ప్రగతికి దోహదపడే కీలక బంధమని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంశం కూడా చర్చల్లో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చిందని, దాన్ని అన్ని రూపాల్లో ఎదుర్కొనేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా సహా ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు ఇంకా తొలగలేదని మోదీ గుర్తు చేశారు. ఈ కల్లోల పరిస్థితులకు ప్రజాస్వామిక విలువలే సరైన పరిష్కారమని భారత్, ఫ్రాన్స్ భావిస్తున్నాయని వివరించారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థల్లో సమగ్ర సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఇరు దేశాలు పరస్పరం సహకరించనున్నాయని తెలిపారు. బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థను ఇరు దేశాలు సమర్థిస్తున్నాయని ఆయన అన్నారు. యూరోపియన్ యూనియన్‌తో భారత్ కుదుర్చుకున్న భారీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని మోదీ పేర్కొన్నారు. ద్వంద్వ పన్నుల సమస్య తగ్గిపోవడంతో పరస్పర వర్తకం, పెట్టుబడులు గణనీయంగా పెరుగుతాయని, తాజా ఒప్పందాలు ఆర్థిక సహకారానికి స్పష్టమైన రోడ్‌మ్యాప్‌గా నిలుస్తాయని చెప్పారు. కర్నాటకలోని వెమగల్‌లో ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ల తయారీ కేంద్రాన్ని మోదీ, మాక్రాన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ఇరుదేశాల మధ్య ఉన్న లోతైన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని మోదీ అన్నారు. ప్రపంచంలో అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో కూడా ఎగరగల సామర్థ్యం ఉన్న హెలికాప్టర్లను భారత్‌లో సంయుక్తంగా తయారు చేయడం గర్వకారణమని, వాటిని ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటైంది. భారత్ ఫ్రాన్స్‌కు



అత్యంత విశ్వసనీయ భాగస్వామి అని మాక్రాన్ పేర్కొన్నారు. రఫేల్ యుద్ధ విమానాలు నుంచి జలాంతర్గాముల వరకు రక్షణ రంగంలో సహకారం నిరంతరం పెరుగుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో కూడా ఇరు దేశాలు మరింత సమన్వయంతో ముందుకు సాగుతాయని చెప్పారు. భారత్‌లో లభించిన సాదర స్వాగతానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్లోబల్ ఇన్నొవేషన్‌లో భారత్ కీలక సారథిగా ఎదుగుతోందని మాక్రాన్ ప్రశంసించారు. ద్వైపాక్షిక చర్చల సందర్భంగా మోదీతో కలిసి 'ఇండియాఫ్రాన్స్ ఇయర్ ఆఫ్ ఇన్నొవేషన్'ను ఆవిష్కరించారు. పరిశ్రమలు, స్టార్టప్‌లు, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు, విద్యార్థులు, రక్షణ పరిశోధనలు, స్వచ్ఛ ఇంధనం, అంతరిక్షం, నూతన సాంకేతిక రంగాల్లో సహకారానికి ఇది దోహదపడుతుందని మోదీ తెలిపారు. ఇన్నొవేషన్ ఇయర్‌లో భాగంగా ఆరోగ్యం, డిజిటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో ఇండోఫ్రెంచ్ ఏఐ కేంద్రాల స్థాపనకు ప్రణాళికలు రూపొందించారు. ఫ్రాన్స్‌లో స్వామి వివేకానంద సాంస్కృతిక కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కూడా వెల్లడించారు. మాక్రాన్ తన పర్యటనలో భాగంగా ముంబైలోని మెరీన్ డ్రైవ్‌లో జాగింగ్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణ దుస్తుల్లో జాగింగ్ చేసిన ఆయనను గుర్తించిన పలువురు ప్రజలు మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. అలాగే బాలీవుడ్ ప్రముఖులతో మాక్రాన్, ఆయన సతీమణి భేటీ కావడం కూడా ఈ పర్యటనలో ప్రత్యేకతగా నిలిచింది. సినీ రంగంలో భారత్, ఫ్రాన్స్ సంబంధాలను మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై చర్చలు జరిపారు.

# జీవ విజ్ఞాన హబ్‌గా హైదరాబాద్‌కు గ్లోబల్ గుర్తింపు

చార్మినార్, బిర్యానీ, ఫార్మా, సాఫ్ట్‌వేర్ నగరంగా గుర్తింపు ఉండేదని, ఇప్పుడు ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా ఎదిగిందని ఆయన తెలిపారు. దూరదృష్టి నాయకత్వం, స్పష్టమైన విధానాలు, నైపుణ్య మానవ వనరులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఆధారంగా నగరం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు, పరిశోధన, డిజైన్ రంగాలకు అంతర్జాతీయ కేంద్రంగా మారిందని వివరించారు. బల్క్ డ్రగ్స్ నుంచి బయాలజిక్స్ వరకు, తయారీ నుంచి ఆవిష్కరణ వరకు తెలంగాణ ప్రపంచ స్థాయిలో ముందుకు సాగుతోందని సీఎం అన్నారు. ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని, భవిష్యత్ మార్పులతో కూడిన ప్రపంచానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కంపెనీలు పెట్టుబడులు పెట్టి జీసీసీలు, ఆవిష్కరణ కేంద్రాలు స్థాపించాలని, మాలిక్యూల్స్ తయారీ, క్లినికల్ అనలిటిక్స్, ఏఐ ప్లాట్‌ఫామ్ అభివృద్ధి, డిజిటల్ తయారీ వంటి రంగాల్లో ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు. గత రెండేళ్లలో జీవ విజ్ఞాన రంగంలో రూ.73 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, దావోస్ వేదికగా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీ ప్రకటించామని వెల్లడించారు. జీనోమ్ వ్యాలీ విస్తరణ, 'వన్‌బయో' ప్రారంభం, గ్రీన్ ఫార్మా సిటీ వేగవంతం వంటి చర్యలు దృఢమైన దృష్టి, ముందుచూపు ఫలితమని చెప్పారు. ఈ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4 వేల మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారని సీఎం తెలిపారు. ఫార్మా, బయోటెక్, బయోసైన్సెస్, ఆరోగ్య రంగాల ప్రముఖులు పాల్గొనడం ద్వారా బయో ఆసియా అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాధాన్యం పొందుతోందన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాల మేరకు 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో జీవ విజ్ఞాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఇదిలా ఉండగా, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మాట్లాడుతూ ఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్‌ను 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా అభివృద్ధి చేయడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. టాప్ 3 గ్లోబల్ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో తెలంగాణను నిలపాలనే లక్ష్యంతో 'నెక్స్ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ (20262030)' రూపొందించామని తెలిపారు. ఎంఆర్ఎన్ఏ, జీన్ ఎడిటింగ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ వంటి ఆధునిక రంగాల్లో యువతను సిద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు.

# ప్రత్యూష కేసులో తుది తీర్పు.. సిద్ధార్థ్‌రెడ్డికి జైలు శిక్ష అమలు

**సుప్రీంకోర్టు కీలక తీర్పు, అప్పీల్ కొట్టివేత**

**నాలుగు వారాల్లో లొంగిపోవాలని ఆదేశాలు**

**'మ్యూచువల్ సూసైడ్ ప్యాక్ట్'లో బతికిన వాడిదే బాధ్యత అని స్పష్టం**

**హత్య, అత్యాచారం జరగలేదని కోర్టు వ్యాఖ్య**

**పోస్టుమార్టం నిర్వహణపై వైద్యుడిపై ఆగ్రహం**

న్యూఢిల్లీ: రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన వర్ధమాన సినీనటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తుది తీర్పును వెలువరించింది. సుదీర్ఘ న్యాయ పోరాటం, దాదాపు ఇరవై ఏళ్ల నిరీక్షణ అనంతరం మంగళవారం ఇచ్చిన ఈ తీర్పులో ప్రధాన నిందితుడు గుడిపల్లి సిద్ధార్థ్‌రెడ్డిని దోషిగా నిర్ధారిస్తూ, అతనికి విధించిన శిక్షను అనుభవించేందుకు నాలుగు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూ సిద్ధార్థ్‌రెడ్డి దాఖలు చేసిన అప్పీల్‌తో పాటు శిక్షను పెంచాలని కోరుతూ ప్రత్యూష తల్లి సరోజినీ దేవి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు సమగ్ర విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు గత నవంబర్‌లో పూర్తికాగా, అప్పట్లో తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం తాజాగా తుది తీర్పు వెల్లడించింది. సిద్ధార్థ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో ఎలాంటి మెరిట్స్ లేవని పేర్కొంటూ సర్వోన్నత న్యాయస్థానం దానిని కొట్టివేసింది. హైకోర్టు విధించిన శిక్షను కొనసాగిస్తూ, అతను తప్పనిసరిగా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేసింది. అదే సమయంలో శిక్షను పెంచాలన్న అభ్యర్థనపై కూడా కోర్టు పరిశీలన జరిపి, అందుబాటులో ఉన్న సాక్ష్యాలు, పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకుంది. ఈ కేసు విచారణ సందర్భంగా సంఘటనకు సంబంధించిన పలు కీలక అంశాలను కోర్టు స్పష్టంచేసింది. ప్రత్యూషను గొంతు నులిమి చంపినట్లు లేదా ఆమెపై అత్యాచారం జరిగినట్లు నిర్ధారించే స్పష్టమైన ఆధారాలు లేవని పేర్కొంది. అయితే ఇది 'మ్యూచువల్ సూసైడ్ ప్యాక్ట్'కు సంబంధించిన ఘటనగా భావించిన సందర్భంలో, ఆ ఒప్పందంలో పాల్గొన్న వారిలో ఒకరు ప్రాణాలతో బయటపడితే, బాధ్యత అతనిపైనే ఎక్కువగా ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రత్యూష మరణానికి దారితీసిన పరిస్థితుల్లో సిద్ధార్థ్‌రెడ్డి పాత్రను కోర్టు తీవ్రంగా పరిగణించినట్లు తీర్పులో పేర్కొంది. సంఘటన అనంతరం అతని ప్రవర్తన, కేసులో నమోదైన సాక్ష్యాలు, విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాల ఆధారంగా బాధ్యతను నిర్ధారించినట్లు తెలిపింది. ఇక పోస్టుమార్టం నిర్వహణ తీరుపై కూడా సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పోస్టుమార్టం చేసిన డా. మునిస్వామి వ్యవహార శైలిపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కీలక కేసుల్లో వైద్య నివేదికలు అత్యంత బాధ్యతతో, శాస్త్రీయంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తుచేసింది. సరైన విధానాలు పాటించకపోతే న్యాయ ప్రక్రియపై ప్రభావం పడే అవకాశం ఉందని కూడా సూచించింది. ఈ కేసు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. వర్ధమాన సినీనటి మృతి, ఆమె వ్యక్తిగత సంబంధాలు, అనుమానాస్పద పరిస్థితులు వంటి అంశాలు ప్రజల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించాయి. అనంతరం కేసు దర్యాప్తు, కోర్టు విచారణలు, అప్పీలు ఇలా అనేక దశలు దాటి చివరకు సుప్రీంకోర్టు స్థాయికి చేరింది. తాజా తీర్పుతో కేసుకు న్యాయపరంగా కీలక ముగింపు దిశగా అడుగు పడినట్లైంది. నాలుగు వారాల్లోగా లొంగిపోవాలని కోర్టు స్పష్టంగా ఆదేశించడంతో, సిద్ధార్థ్‌రెడ్డి శిక్ష అనుభవించే ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. దీర్ఘకాలంగా కొనసాగిన ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు రావడం ద్వారా బాధిత కుటుంబానికి ఒక విధమైన న్యాయసంతృప్తి లభించినట్లుగా న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ఉపాధి దగ్గరే పేదలకు ఇళ్లు.. ఇందిరమ్మ గృహాలకు కొత్త విధానం

నివసిస్తున్నట్లు క్షేత్రస్థాయి సర్వేలో వెల్లడైందని అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. చాలా చోట్ల లబ్ధిదారుల స్థానంలో ఇతరులు నివసిస్తున్నట్లు కూడా గుర్తించినట్లు తెలిపారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పేదలు జీవనోపాధి కోల్పోకుండా, తమ పరిసర ప్రాంతాల నుంచి దూరం కాకుండా ఉండేందుకు అదే ప్రాంతంలో గృహ నిర్మాణం చేపట్టాలని మంత్రులు నిర్ణయించారు. ఈ క్రమంలో ఐదు అంతస్తుల నుంచి పది అంతస్తుల వరకు భారీ భవన సముదాయాలను నిర్మించి అర్హులైన పేదలకు కేటాయించాలనే ప్రతిపాదనపై ప్రభుత్వం ముందుకెళ్తోంది. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. క్యూర్ పరిధిలో లబ్ధిదారుల సంఖ్య, అవసరమైన భవనాల సంఖ్య, అవసరమైన స్థలం వంటి వివరాలతో పదిరోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు మంత్రులు ఆదేశించారు. మురికివాడల్లో తగిన స్థలం ఉన్న ప్రాంతాల్లో జీప్లస్ 5 మోడల్‌లో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద నిర్మించిన పాత ఇళ్లు కూలే స్థితికి చేరిన నేపథ్యంలో వాటి స్థానంలో కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టే అంశాన్ని కూడా సమీక్షలో చర్చించారు. మూడు కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న సుమారు 28 వేల మంది లబ్ధిదారులకు ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు ఇప్పటికే ఖర్చు చేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని మిగిలిన నిధులను విడుదల చేసి వాటిని పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇళ్లు పొందినప్పటికీ అక్కడ నివసించని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని, అలాగే బోగస్ లబ్ధిదారులను గుర్తించి తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాల్లో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను పూర్తి స్థాయిలో కల్పించాలని కూడా సూచించారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ కాలంలో ఇందిరమ్మ ఇళ్లు లేదా గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు పొందిన వారు వాటిని ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసి ఉంటే, ప్రస్తుతం ఇందిరమ్మ పథకం కింద వాటిని పూర్తి చేసుకునేందుకు



# తెలంగాణ గౌరవం కోసం పోరాట స్ఫూర్తి: కేటీఆర్

ఒక శిఖరంలాంటి నాయకుడని, తెలంగాణ రాష్ట్రం ఆయన పోరాటానికి నిలువెత్తు ఆనవాలని చెప్పారు. తెలంగాణ మట్టితో మమేకమైనవారికి, ఉద్యమాల స్ఫూర్తిని అనుభవించినవారికి మాత్రమే జాతి భావం, చరిత్ర యొక్క అర్థం తెలుస్తుందని వివరించారు. స్వరాష్ట్ర సమరంలో ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన రోజులను గుర్తు చేస్తూ, ఆ కాలంలో ఉద్యమానికి వ్యతిరేకంగా నిలిచినవారికి త్యాగాల విలువ తెలియదన్నారు. రక్తంలో పోరాట స్ఫూర్తి, ఆత్మాభిమానం ఉన్నవారికే జాతి చరిత్రపై గౌరవం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ అస్తిత్వం కోసం ఎన్నో తరాలు త్యాగాలు చేశాయని, ఆ పోరాట వారసత్వమే ఈ రాష్ట్రానికి బలమని చెప్పారు. రాజ్యతంత్రం నడిపిన రాణి రుద్రమ్మ, జల్–జంగల్–జమీన్ కోసం పోరాడిన కొమురం భీమ్, సమ్మక్క–సారలమ్మ, సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, భాగ్యరెడ్డి వర్మ, తుర్రేబాజ్ ఖాన్, కాళోజీ, దాశరథి వంటి మహనీయుల త్యాగాల వారసత్వమే తెలంగాణ జాతి గుర్తింపని వివరించారు. 1952లో జరిగిన విద్యార్థి ఉద్యమాలు, 1969 తెలంగాణ ఉద్యమంలో యువత చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, మలిదశ ఉద్యమంలో తెలంగాణ సమాజం చూపిన ఐక్యత చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఢిల్లీని ఒప్పించి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమం సాధారణ రాజకీయ ప్రక్రియ కాదని, అది ప్రజల సంకల్పం ఫలితమని పేర్కొన్నారు. మేము ఎవరి ముందూ వంగే సామంతులం కాదని, స్వాభిమానంతో జీవించే స్వతంత్ర భావజాలం కలిగిన సమాజమని అన్నారు. కేసీఆర్ తనను తాను ఎప్పుడూ జాతి పితగా చెప్పుకోలేదని, ప్రజలే ఆయనను ఆ స్థాయిలో గౌరవించారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి కేసీఆర్ ప్రతీకగా నిలిచారని, ఆయన నాయకత్వం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. తన తండ్రి తెలంగాణ ప్రజలందరికీ హీరో అని, రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఆయన సంకల్పమే ప్రధాన శక్తిగా నిలిచిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం జెండా ఎత్తిన సమయంలో రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తులు ఉన్నప్పటికీ, మీడియా పవర్, మనీ పవర్, మజిల్ పవర్ లేకపోయినా కేవలం సంకల్పంతోనే ఉద్యమాన్ని ముందుకు నడిపించారని చెప్పారు. తెలంగాణకు న్యాయం చేయాలనే అచంచల సంకల్పమే రాష్ట్ర సాధనకు దారి తీసిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అదే పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ భారీ కేక్‌ను కట్ చేసి మాజీ మంత్రి హరీశ్‌రావుకు తినిపించారు. మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, దాసోజు శ్రవణ్‌కుమార్, పాడి కౌశిక్ రెడ్డి తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాభవన్ ఎదుట జాగృతి నేతల ధర్నా

**ఎన్నికల హామీల అమలు కోరుతూ కవిత ఆధ్వర్యంలో ముట్టడి**

**మహిళలకు ఇచ్చిన వాగ్దానాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జాగృతి**

హైదరాబాద్, ఫిబ్రవరి 17: మహిళలు, వృద్ధులు, వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు మంగళవారం ప్రజాభవన్‌ను ముట్టడించారు. బేగంపేటలోని ప్రజాభవన్ ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టిన వారు, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అనంతరం ప్రజాభవన్‌లో ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, పింఛన్ వంటి హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలుకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని ఆరోపిస్తూ, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల పొత్తుకు ఇదే ప్రారంభమని వ్యాఖ్యానించారు. మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడమే కాకుండా, రాబోయే బడ్జెట్‌లో వాటికి తగిన నిధులు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సెక్రటేరియేట్, అసెంబ్లీ ముట్టడికి దిగుతామని హెచ్చరించారు. నారాయణ్‌పేట్‌లో తమకు రావాల్సిన వైస్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ నాయకులు బెదిరింపులతో అడ్డుకున్నారని ఆరోపించారు. మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని, వాటి అమలును కోరేందుకే ప్రజావాణికి వచ్చామని తెలిపారు. తమ కార్యకర్తలు, విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి దురుసుగా వ్యవహరించారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 26వ తేదీ వరకు వేచి చూస్తామని, ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం రూ.2,500 కూడా ఇవ్వడం లేదని కవిత విమర్శించారు.

# దానం అనర్హత పిటిషన్‌పై నేడు స్పీకర్ విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 18: ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులపై విచారణ కొనసాగిస్తున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బుధవారం దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై విచారణ చేపట్టనున్నారు. ఇదే క్రమంలో కడియం శ్రీహరి సంబంధిత పిటిషన్‌పై ఈ నెల 19న గురువారం విచారణ నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన ఈ ఇద్దరు ఎమ్మెల్యేల శాసనసభ్యత్వాలను రద్దు చేయాలని ఆ పార్టీ ఇప్పటికే స్పీకర్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ తరఫున దాఖలైన పిటిషన్‌లో, పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం నాగేందర్ అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం ద్వారా పార్టీ ఫిరాయించినట్లు స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని ప్రధాన ఆధారంగా చూపుతూ ఆయనపై అనర్హత చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కడియం శ్రీహరి వ్యవహారంపైనా బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అయితే తాము పార్టీ ఫిరాయించలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇద్దరూ తమ వాదనలను అఫిడవిట్ రూపంలో స్పీకర్‌కు సమర్పించారు. ఈ పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం స్పీకర్ తగిన నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# పటాన్‌చెరులో పట్టణంలో తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం సాధించిన యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలోని పృథ్వీరాజ్ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పృథ్వీరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడి ప్రజల కలలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ గారేనని కొనియాడారు. తెలంగాణ కోసం చేపట్టిన దీక్షలు, ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత కేసీఆర్ గారి దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో విశేష అభివృద్ధి సాధించిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని వివరించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. కేసీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత అని పృథ్వీరాజ్ స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయమని అన్నారు.

## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్‌లో గీతం విద్యార్థికి కాంస్య పతకాలు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో చివరి ఏడాది బీ.టెక్. (సీఎస్ఈ) విద్యార్థి ఎస్.వీరంద్ర ఫిబ్రవరి 4 నుంచి 8వ తేదీ వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అరీనాలో నిర్వహించిన ఐదవ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్–2026 పోటీలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో దాదాపు పది దేశాలకు చెందిన అథ్లెట్లు పాల్గొన్నారు. సీనియర్ కేటగిరీలో పోటీపడిన వీరంద్ర అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఆయనతో పాటు తెలంగాణ బృందంలోని ఇతర సభ్యులు కూడా ప్రతిభ కనబరచి కిక్ లైట్, లైట్ కాంటాక్ట్, జూనియర్ విభాగాలలో బంగారు, వెండి పతకాలను గెలుచుకున్నారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి తదితరులు వీరంద్ర సాధించిన విజయానికి అభినందనలు తెలియజేశారు. ఆయన అంకితభావాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించడానికి కృషి చేయమని ప్రోత్సహించారు.



## కారుణ జన్ముడు కేసీఆర్

**పటాన్చెరులో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

పటాన్చెరు: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు పటాన్చెరులో ఘనంగా నిర్వహించాయి. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కలను సాకారం చేసిన గొప్ప మహనీయుడు కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నైతిక విజయం కాంగ్రెస్‌దే..

**బీఆర్ఎస్, బీజేపీ అనైతిక రాజకీయాలు..**

**బీసీ బిడ్డను ఎదగనియ్యకుండా పన్నాగాలు..**

**మెడలు పట్టి గెంటేసినా పార్టీ కి ఎంపీ రఘునందన్ మద్దతు..**

**ఓటమితో కుంగిపోయేది లేదు..**

**కలిసికట్టుగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాం..**

**పదమూడు మంది కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన నీలం..**

**వారి పోరాటానికి, ఐకమత్యానికి అభినందనలు..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల చైర్మన్ ఎన్నిక అనంతరం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. బీసీ బిడ్డ ఎదుగుదలను ఓర్చుకోలేక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు కుమ్మక్కు రాజకీయాలకు తెర లేపారని ఆరోపించారు. పొద్దున లేస్తే టీవీ ఛానల్లో బీఆర్ఎస్‌పై హరీష్‌రావుపై ఆరోపణలు చేసే దొర రఘునందన్ రావు మళ్ళీ ఆ దొర కాళ్ళ దగ్గర బానిసగా మరిపోయాడని విమర్శించారు.

దీన్నిబట్టి ఎంపీ ఎన్నికల్లో హరీష్‌రావు, రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అనైతిక బంధం నేడు బట్టబయలు అయిందని తెలిపారు. ఎంపీ రఘునందన్ మెడలు పట్టి బయటకు గెంటిన పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఎక్స్ అఫిషియో ఓటు వేయడం ఆయన మన స్సాక్షికే వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఓటమితో కలత చెంది కుంగిపోయే మనస్తత్వం తనది కాదని మళ్లీ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ అభివృద్ధి కోసం కష్టపడతామని స్పష్టం చేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సత్కరించారు. చైర్మన్ సీటు చేజారినంత మాత్రాన కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడవద్దని రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని ప్రభుత్వ సహకారంతో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను సాధించుకుందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేసిన ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## హాఫీజ్పేట్‌లో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

కొండాపూర్ (వాయిస్ టుడే) : హైదరాబాద్ పరిధిలోని హాఫీజ్పేట్ ప్రాంతంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ ఐక్యత, సామాజిక అభివృద్ధి, యువతలో చైతన్యం పెంపు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణ లక్ష్యాలతో ఈ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘానికి సేవలందించిన సీనియర్ సభ్యులను అభినందిస్తూ, భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు, కమ్యూనిటీ అభివృద్ధి చర్యలు చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం.

**నూతన కార్యవర్గం వివరాలు**

**గౌరవ సలహాదారులు:** సాధన వేణి రాజు పటేల్, తాడెం మహేంద్ర పటేల్

**గౌరవ అధ్యక్షులు:** వాసాల రాజు పటేల్

**అధ్యక్షులు:** గాజుల మహేందర్ పటేల్

**ప్రధాన కార్యదర్శి:** బత్తుల రవి పటేల్

**కోశాధికారి:** మంగళారపు చిన్న తిరుపతి పటేల్

**ఉపాధ్యక్షులు:** మంగళారపు రజనీకాంత్ పటేల్, దేవులపల్లి బాలరాజు పటేల్, సుంకరి చందు పటేల్

**కార్యదర్శి:** కాశెట్టి రమేష్ పటేల్

**ప్రచార కార్యదర్శి:** సుంకరి ఆంజనేయులు పటేల్

**జాయింట్ సెక్రెటరీ:** కోలిపల్లి సతీష్ పటేల్

సంఘం సభ్యులు ఈ ఎన్నికల ద్వారా కొత్త కార్యవర్గం సమాజ అభివృద్ధికి మరింత బలంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి భూగర్భ డ్రైయినేజీ పునరుద్ధరణ పరిశీలన

ఎల్ బి నగర్ ఫిబ్రవరి 17(వాయిస్ టుడే): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ ఫేజ్--2లో రూ. 65 లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైయినేజీ పునరుద్ధరణ పనులను స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులు, సంభంధిత అధికారులతో కలిసి మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు అడ్డుగా ఉన్న చోట్ల స్థానికులకు ఎలాంటి నష్టం కలగకుండా విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు జరగాలి అని సూచించారు. సరైన లెవెల్స్, నాణ్యత ప్రమాణాలతోనే డ్రైయినేజీ లైన్లు వేయాలి అని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, కాలనీ అభివృద్ధే లక్ష్యంగా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ పనులు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్సకో ఏఇ శంకర్, మేనేజర్ ప్రేమ్ కుమార్, స్థానిక కాలనీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, సుబ్బారావు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మహానేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించగా, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన నాయకత్వం కేసీఆర్ దేనని నేతలు పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, రైతు సంక్షేమం, నీటిపారుదల ప్రాజెక్టులు, పేదల కోసం చేపట్టిన పథకాలు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసాయని తెలిపారు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని అయనపేరు తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని ఆయన చూపిన మార్గంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సంక్షేమమే మా లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు,నాయకులు శ్యామల సాయిలు, జావీద్ ఖాన్, జిలాని పాషా, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, సతీష్, గడీల జగన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మేడబోయిన విజయ్ కుమార్, శ్రీను, శంకరయ్య, ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు,కళ్యాణి, పల్లవి, రామకృష్ణ, వరికల శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, రాజశేఖర్ రెడ్డి, కిరణ్ నాయక్, అశోక్, శేఖర్, శ్యామల శ్రీనివాస్, శ్యామల నరసింహ, జోసెఫ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అమర్ పటేల్, పాశం నరేందర్ రెడ్డి,అనిల్, నాగిరెడ్డి,వెంకట్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## కౌటికె విఠల్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ బ్రదర్స్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్.. యజమానురాలు సిర్నా సువర్ణ జన్మదిన ఉత్సవాలు

తన విలువైన పాలసీదారులు ఆర్ఎస్ బ్రదర్స్ మరియు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానురాలు సిర్నా సువర్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వెయ్యి మందితో సహపంక్తి భోజనాలు నిర్వహించడం జరిగినది. జన్మదినోత్సవాన్ని ఇతరులతో సహపంక్తి భోజనాల ద్వారా జరుపుతూ వారితో పొందే దీవెనలు తన పాలసీదారునికి లభించి తన పాలసీదారుడు 100 సంవత్సరాలు జీవించాలని సత్సంకల్పంతో ఏర్పాటు చేసుకున్న ఈ కార్యక్రమము చాలా గొప్పగా విజయవంతమైనది హైదరాబాదు బంజారాహిల్స్ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద సేవలందిస్తున్న సేవకులకు మరియు అన్నార్తులకు వెయ్యి మందికిపైగా అన్న వితరణ గావించి దీవెనలు తన పాలసీదారులైన సువర్ణ లభించినవని కౌటికె విఠల్ అన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 18 ఫిబ్రవరి 2026



## శభాష్ జిఎంఆర్..

**ఎమ్మెల్యే జిఎంఆర్‌ను అభినందించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్..**

**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి**

పటాన్చెరు: ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని అభినందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు వారి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి బృందం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో కెసిఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీయేనని.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి పాల్గొన్నారు.



## పదవులు ముఖ్యం కాదు.. పదవి లేకున్నా ప్రజా సేవలోనే ఉంటా...

**ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా: నీలం మధు ముదిరాజ్..**

**స్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు..**

**జి టి న్ కాలనీలో విద్యుత్ స్తంభాలు,**
**తెనుగు బస్తీలో బోర్ వాటర్ సమస్యలకు పరిష్కారం..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రాజకీయాల్లో పదవులు ముఖ్యం కాదని అధికారం ఉన్న లేకపోయినా ప్రజాసేవలో నిమగ్నమవుతామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. మంగళవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ని చిట్కుల్ లో పలు వార్డు లలో స్థానిక కౌన్సెలర్ నీలం కవిత, సంతోష దస్తగిరి, జ్యోతి గోపాల్ తో కలిసి పర్యటించి ఎన్నికల సందర్భంగా గుర్తించిన సమస్యలను తీర్చే విషయంలో భాగంగా విద్యుత్ స్థంబాల సమస్య, బోర్ వాటర్ సమస్య, వీధి దీపాల సమస్య ను అక్కడిక్కడే పరిష్కరించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని ప్రజలు ఓటేసి ఆశీర్వదించినా కొందరు కుట్రలు చేసి కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ లో అధికారం దక్కకుండా చేశారని ఆరోపించారు. అయిన ఈ కుట్రలకు బెదిరేది లేదని ఎవరెన్ని కుట్రలు చేసినా ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ప్రజా సేవకు పదవులే అక్కర్లేదని తనను నమ్ముకున్న వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మన ప్రాంతానికి ప్రత్యేక నిధులు తీసుకుని వచ్చి ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, మురళి, విఠల్, శ్రీను, విష్ణు, అంజి రెడ్డి,స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ

**కార్యక్రమానికి హాజరైన స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(వాయిస్ టుడే ): నియోజకవర్గంలోని 281 డివిజన్ రంగారెడ్డి నగర (గాంధీనగర్) లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు శాకీర్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో పాటు విద్యను సక్రమంగా నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అదేవిధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను తెలుసుకొని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు, విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని అదేవిధంగా పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతులు మరియు విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకుడు షాకీర్ ను శ్రీశైలం గౌడ్ అభినందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ తో పాటు ఉపాధ్యాయ బృందం మరియు స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమంతో తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకులు, తెలంగాణ రాష్ట్ర స్వాప్నికులు కేసీఆర్

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో "ఘనంగా తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్" జన్మదిన వేడుకలు.**

**ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ**



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా జరుగగా ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కెసిఆర్ 72వ పుట్టినరోజుకు సూచికగా ఏర్పాటు చేసిన 72 కిలోల భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎటువంటి అభివృద్ధికి నోచుకోక అన్ని రంగాలలో అడుగడుగున వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని, తెలంగాణ సమాజాన్ని మలిదశ ఉద్యమంలో తన ప్రసంగాలతో రాష్ట్ర ప్రాముఖ్యతను మేల్కొలిపిన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో దేశంలోనే అగ్ర పథాన నిలిపిన నాయకులు కేసీఆర్ అన్నారు. అనంతరం కెసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట లో "ఘనంగా తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్" జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ మాజీ హైట్రిక్ కార్పొరేటర్ జగన్**

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి17(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లార్జ బస్టాప్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా జరుగగా ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ జగన్ కేక్ ను కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో, డివిజన్ అధ్యక్షులు, రుద్ర అశోక్ మాజీ అధ్యక్షులు, మల్లేష్ గౌడ్. బొగ్గుల సురేష్. మల్లారెడ్డి. నాయకులు. కొలుకుల జైహింద్. వేణు యాదవ్. పాపయ్య గౌడ్. విట్టల్ ముదిరాజ్. గిరి. నాగరాజు. మహేందర్ రెడ్డి. సాజిత్. మనోజ్ బసవేశ్వర్ గణేష్. సంపత్ రెడ్డి. సునీల్ రెడ్డి. రాయి విగ్నేష్. భోగ రాజేష్. మహేష్ . మనోజ్ ప్రభాకర్. రామరాజు. కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా కోలన్ హన్మంత్ రెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి17(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు మరియు అభిమానులు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు




జూబ్లీహిల్స్ 17 ఫిబ్రవరి (వాయిస్ టుడే )బోరబండ డివిజన్ లో అంగన్వాడీ చిన్నపిల్లలకి పండ్ల పంపిణీ కార్యక్రమం చేసిన జూబ్లీహిల్స్ ఇంచార్జ్ మాగంటి సునీత.. ఈ కార్యక్రమంలోరాజకుమార్ పటేల్ విజయ్ కుమార్.. కృష్ణ మోహన్.. వసంతరావు. మల్లేష్..జీవన్.. దేవమని.. విజయ్ లక్ష్మి.. రజియా.. ఇతరులు పాల్గున్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ వర్కర్ శ్రీశైలం యాదవ్

జూబ్లీహిల్స్ 17 ఫిబ్రవరి (వాయిస్ టుడే): శ్రీ అన్నపూర్ణ దేవి అన్న సమర్పణ సొసైటీ ఆధ్వర్యంలో రహేమత్ నగర్ చౌరస్తాలోని ప్రతినెల అమావాస్య రోజున పొద్దున్న అల్పాహారం 300 మందికి మరియు మధ్యాహ్నం భోజనం వెయ్యి మందికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. .. ఈ కార్యక్రమం.లో.కాంగ్రెస్ సిమియర్ లీడర్ భవాని శంకర్..ఆర్గనైజర్స్: టి. కృష్ణమూర్తి గుప్త, ఎం. శ్యామ్ రావు, జి. నటరాజ్ యాదవ్, బి. ఆంజనేయులు యాదవ్, బి. నాగార్జున గుప్త, పి.వి.బ్రహ్మానందం గుప్త, కె. ప్రభు గుప్త, టి.శ్రీనివాస్, జి. సత్యనారాయణ గౌడ్, రాజేందర్ కుమార్ గాంధీ, సుభాష్ అగర్వాల్, నరేష్ జైన్, జి. మౌలీశ్వర్. పాల్గొన్నారు..

## తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం అధ్యక్షులుగా చామల లవకుమార్ నియమిమాయకం

కుత్బుల్లాపూర్ :(వాయిస్ టుడే ) ఫిబ్రవరి 17: తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం అధ్యక్షులుగా చామల లవకుమార్ నియమితులుయారు. ఈ నియామకం బీసీ సంఘంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మరియు ఆర్ అరుణ్ కుమార్ , జాతీయ యువ ఉపాధ్యక్షుడు కిషోర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోజ్ పరకాల ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు చామల లవకుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---బీసీ వర్గాల అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ, విద్యా మరియు ఉపాధి అవకాశాల విస్తరణ కోసం కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ప్రతి డివిజన్‌లో సంఘాన్ని చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేస్తూ, సామాజిక న్యాయం సాధన దిశగా పటిష్టంగా అడుగులు వేస్తానని తెలిపారు. బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడడం, విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడం, చిన్న వ్యాపారులు మరియు కూలీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాలపై దృష్టి సారిస్తానని చెప్పారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకతతో, నిబద్ధతతో పనిచేసి బీసీ సంఘానికి గౌరవం తీసుకురావడమే తన ధ్యేయమని చామల లవకుమార్ వెల్లడించారు. ఈ నియామకం పట్ల బీసీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## 101 కిలోల గంజాయి స్వాధీనం... ఇద్దరి అరెస్టు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17(వాయిస్ టుడే): సైబరాబాద్ కమిషనరేట్ పరిధి, శేరిలింగంపల్లి జోన్ లోని కొల్లూరులో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నామని శేరిలింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ సిబ్బంది సంయుక్తంగా అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) అనే వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఒడిశాకు చెందిన రాజు అనే వ్యక్తి నుంచి సుమారు 101.7 కిలోల గంజాయిని తెప్పించి, తెల్లాపూర్ పరిధిలోని శిల్పా వెంచర్ సమీపంలో కార్మికుల క్యాంపుల వద్ద విక్రయించేందుకు నిల్వ చేశారని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25.72 లక్షల విలువైన గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రధాన నిందితుడు రాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కొల్లూరు సీఐ గణేష్ పటేల్, ఎస్ఓటీ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరాపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా సైబరాబాద్ ఎన్‌డీపీఎస్ సెల్ వాట్సాప్ నంబర్ 9490617444కు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి

## చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా...

# కదం తొక్కిన కలం కార్మికులు

### సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రిడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రిడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రిడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.

జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు,హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,ఆకుల రమేష్ కుమార్ ,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్,పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.



### ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో తార్నాక తండర్స్ జయకేతనం

#### సనత్ నగర్ టైగర్స్‌పై తార్నాక థండర్స్ ఘనవిజయం..

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):ప్రధాని మోదీ కేలోత్సవ్ పిలుపుమేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో ఏబీవీ ఫౌండేషన్ క్రీడల పోటీలు మంగళవారం అంబర్పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్లో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో సనత్ నగర్ టైగర్స్ పై తార్నాక తండర్స్ ఘనవిజయం సాధించింది. ఈ క్రికెట్ టోర్నమెంట్లో 26 టీమ్లు పాల్గొనగా మొదటి నుండి కెప్టెన్ రాజు నేతృతంలో థండర్స్ టీం అద్భుతంగా ప్రదర్శిస్తూ.. బౌలింగ్, బ్యాటింగ్ ఫీల్డింగ్ లలో ఆల్ రౌండ్ ప్రతిభ చూపించి కప్పు గెలుచుకున్న తార్నాక తండర్స్.... అద్భుతంగా ఆడారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపైర్స్ నిర్వాహకులు ప్రశంసలు.. ఫైనల్ మ్యాచ్ లో బౌండరీ వద్ద తిరుమల్ క్యాచ్ పట్టడంతో తార్నాక థండర్స్ విజయంలో కీలక మలుపు, తార్నాక తండర్స్ కెప్టెన్ జే రాజు, తిరుమల్ రెడ్డి, శివ, నరసింహరాజు, జీవన్ రెడ్డి, కిరణ్, గణేష్, దినేష్, హరీష్,విజయ్, విశ్వం గౌడ్,ఫిరోజ్, జాఫర్, రవి,వెంకట్ గౌడ్ తదితరులున్నారు.



### ఘనంగా తెలంగాణ శిల్పి కేసిఆర్ జన్మదిన వేడుకలు

#### గోషామహల్‌లో ఆర్‌వి మహేందర్ పటేల్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాలు

హైదరాబాద్ : ఫిబ్రవరి 17(వాయిస్ టుడే): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కే చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని గోషామహల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్ వి మహేందర్ పటేల్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గ పరిధిలోని ఆంధ్ర బ్యాంక్ ప్రాంతం, ఇస్మియా బజార్, గోషామహల్, మంగల్‌హాట్, సర్వర్ నగర్, దత్తాత్రేయనగర్ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.వి. మహేందర్ పటేల్ మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధనతో పాటు నీటి పారుదల ప్రాజెక్టులు, ఐటి రంగంలో విశేష అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా కేసీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి. యాదగిరి, శీలంశ్వరతి, ఎస్.కే. రసూల్, ఎండీ ఖలీల్, వాసు దేవారావు, అస్లాం, అత్రేయా రవి కుమార్, సందీప్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలని

## మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు. ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని,అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో–కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో– కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్ తదితరులున్నారు.

### 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలకు సర్వం సిద్ధం

#### సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17(వాయిస్ టుడే): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆతిథ్యమిస్తున్న "4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026" నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ తెలిపారు. నేటి నుంచి జరగనున్న ఈ క్రీడలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించి, వసతి, భోజనం, రవాణా, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3 కమిషనరేట్లు, 7 పోలీస్ జోన్లు, అలాగే గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, రైల్వే పోలీస్, టీఎస్ఎస్పీ బెటాలియన్లు తదితర ప్రత్యేక విభాగాల నుంచి మొత్తం 2,532 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వీరిలో 1,933 మంది పురుషులు, 599 మంది మహిళా సిబ్బంది ఉన్నారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడల్లో మొత్తం 31 రకాల పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, జుడో, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, షూటింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, క్రాస్ కంట్రీ, యోగా, ఆర్చరీ, సెపక్ తక్రా, సైక్లింగ్, ఫెన్సింగ్, మల్లఖాంబ్, పెన్కాక్ సిలాట్, తైక్వాండో, వుషు మరియు ట్రయాథ్లాన్ వంటి మొత్తం 31 రకాల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు వసతి, భోజనం, రవాణా, వైద్య సదుపాయాలు పకడ్బందీగా కల్పించామని, ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను పెంపొందించడంతో పాటు వృత్తి ఒత్తిడికి ఉపశమనం కలిగిస్తాయని సీపీ పేర్కొన్నారు.

క్రీడాకారుల సౌకర్యార్థం తెలంగాణ పోలీస్ అకాడమీ (TGPA)లోని జీవీ, నావీ, నూజ బ్లాకుల్లో 806 పడకలతో వసతి కల్పించారు. అధికారుల హోదాను అనుసరించి ప్రత్యేక వసతి బ్లాకులు కేటాయించడమే కాకుండా, పౌష్టికాహారం అందించేలా మెనూను స్వయంగా పర్యవేక్షిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. ఫిబ్రవరి 18న సైబరాబాద్ కార్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. గచ్చిబౌలి స్టేడియం, దుర్గం చెరువు, ఎల్‌బి స్టేడియం, సైబరాబాద్ షూటింగ్ రేంజ్‌లలో వివిధ క్రీడా పోటీలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 20న క్రీడాకారులందరితో కలిసి నిర్వహించే 'బడా ఖానా', సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. క్రీడల నిర్వహణ కోసం నియమించిన నోడల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, క్రీడాకారుల రవాణా, భోజనం మరియు వైద్య సదుపాయాల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సీపీ ఆదేశించారు. ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు వృత్తిపరమైన ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని ఆయన తెలిపారు.



### అన్ని దానాల కంటే అన్న దానం మిన్న

#### రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ

#### అనంత శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– అన్ని దానాల కన్నా అన్నదానం నిన్న అని, అన్నదానం చేయడం వల్ల వేలాది యజ్ఞాలు చేయడం కంటే ఎక్కువ పుణ్యఫలితం కలుగుతుందని, ఇది గత కర్మలను తొలగించి, దైవానుగ్రహాన్ని ఆకర్షిస్తుందని అనంత శక్తి సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ తెలియజేశారు. ఈ మేరకు రామంతపూర్ డివిజన్ ఆర్టిసి కాలనీలో అనంత శక్తి సేవ సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమానికి రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత శక్తి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్ని దానాల్లో కంటే అన్నప్రసాదం చాలా గొప్పదని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎంతో మందికి మనం సేవ చేసిన వాళ్లమవుతామని సమాజంలో డబ్బులు ఉన్నా కూడా పదిమందికి అన్నం పెట్టాలంటే ఎంతో అదృష్టం ఉండాలని అలాంటివారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారికి సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత ను ప్రోత్సహించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ సందర్భంగా అనంత శక్తి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ అన్నదానం అనేది అన్ని దానాల్లోకెల్లా మొదటిదన్నారు. ఇది మహాదానంగా పరిగణించబడుతుందని తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అన్నాద్ భవన్తి భూతాని అని చెప్పినట్లుగా, ఆహారం సమస్త సృష్టిని పోషిస్తుందని గుర్తుచేశారు. ప్రతీ అమావాస్యకు అనంత శక్తి సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన ప్రసాద కార్యక్రమానికి అపూర్వస్పందన వస్తుందని తెలియజేస్తూనే, ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



### కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు...

#### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్...

#### ఓయూలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చి తెలంగాణ ను బాగుపరచాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు ను పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద బీఆర్ఎస్వి నాయకుల ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గాదరి కిషోర్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్, చేసి ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్ మాట్లాడుతూ తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ పాలన నుంచి రాష్ట్రాన్ని గాడిన వేయాలంటే అది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల కోసం కొట్లాడుతున్నాం కాబట్టే మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో గౌరవప్రదమైన ఓటు షేర్ ను బీఆర్ఎస్ పార్టీ సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నెవురి ధర్మేందర్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, బాలెంల అవినాష్, జంగయ్య, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్,రఘురాం, పెద్దమ్మ రమేష్, యుగంధర్, రవి, అవినాష్ సిగ వెంకట్, శశిపాల్, నవీన్ గౌడ్, జంగయ్య, ప్రశాంత్, మిథున్, శ్రీను, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్, సాయి, మహేందర్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 18 ఫిబ్రవరి 2026



## యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ప్రమాణ స్వీకారం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా: యాదగిరిగుట్ట మున్సిపాలిటి నూతనంగా ఎన్నికైన సభ్యులకు 12 మంది కౌన్సిలర్లచే ప్రమాణ స్వీకారం చేయించిన డిఆర్డీఏ నాగిరెడ్డి మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నేతృత్వలో జరిగింది. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిలర్లు యాదగిరి గుట్ట మున్సిపల్ చైర్మన్ గా 10 వ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా కౌన్సిలర్లచే గుండ్లపల్లి వాణి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా 3 వ వార్డు కౌన్సిలర్ బరిగే రమ్య ఎన్నికయ్యారు. ఛైర్మెన్ అభ్యర్థినిని 11 వ వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ ప్రతిపాదించగా 7 వ వార్డ్ కౌన్సిలర్ పెలిమెల్లి లావణ్య బలపర్చారు.

వైస్ చైర్మన్ అభ్యర్థినిని 2 వ వార్డు కౌన్సిలర్ బూడిద మధు ప్రతిపాదించగా 9 వ వార్డు కౌన్సిలర్ సాదునేని ధనలక్ష్మి బలపర్చారు. గుట్ట మున్సిపల్ నుండి బిఆర్ఎస్ నుండి ఏకైక కౌన్సిలర్ గా ఎన్నికైన పేరబోయిన సత్యనారాయణ కాంగ్రెస్ చైర్మన్ వైస్ చైర్మన్ లను బలపర్చారు.



## బీర్ల అయిలయ్య లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఆలయ అధికారులు అర్చకులు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆలయ చైర్మన్ నర్సింహ మూర్తి ఆలయ అధికారులు,అర్చకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను వివరించి, స్వామివారి సేవలో పాల్గొనాలని ఎమ్మెల్యే గారిని కోరారు.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆహ్వానాన్ని స్వీకరించి, బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటానని తెలిపారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయిన బీర్ల అయిలయ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి

వాయిస్ టుడే/యాదగిరిగుట్టబీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల చైర్మన్,వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డికానుకగా ఇస్తామన్న మాట మేరకు రేవంత్ రెడ్డి కలసి పలు అంశాలను చర్చించారు. ఆ తర్వాత జనగామ మున్సిపాలిటీలో బీర్ల ఐలయ్య ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ని ఎంపిక చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం తో పాటు జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని వాటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ జనగామ పార్టీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



## మాజీ సీఎం కేసీఆర్ బర్తడే శుభాకాంక్షలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు బర్త్ డే సందర్భంగా.. యాదగిరిగుట్టలో వైకుంఠ ద్వారం సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్న బీఆర్ఎస్ టౌన్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు కోల వెంకటేష్ గౌడ్ ముక్కెర్ల సతీష్ యాదవ్ శారాజి రాజేష్ చిత్తర్ల బాలయ్య గౌడ్ గంగసాని నవీన్, కంసాని స్వామి నరసింహారెడ్డి, సతీష్ భట్ దాసరి బాలగురువయ్య మిట్ట శివ అనిల్ బూడిద స్వామి ఎస్కే నజీర్ సర్దార్, చిరంజీవి మాటూరి బాలయ్య మోతె బాలు శ్రీను గౌటి నరసింహ పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి

### - మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



హైదరాబాద్ :ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ): కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం రోజు ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈసారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా




పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు. ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని,అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం,సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరిప్రసాద్, అంజిబాబు నాగుల జర్నలిస్ట్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామలో అడుగు పెట్టిన ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

### మున్సిపల్ చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ కడకంచి బాలమణి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో రంగంలోకి దిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.. ఇదే సందర్భంలో ఇరు పార్టీల కోరం సమానంగా ఉండడంతో చిట్టీలతో డ్రా తీయడంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కడకంచి బాలమణి చైర్మన్ గా ఎన్నికయ్యారు.


## ప్రతిష్టాత్మకమైన ఐసిపిఆర్ జెఆర్ఎఫ్ ఫెలోషిప్‌కు ఆదివాసీ బిడ్డ ఎంపిక



సికింద్రాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల జరిగిన ఐసిపిఆర్ జెఆర్ఎఫ్ ( జూనియర్ రీసెర్చ్ ఫెలో ) ఫెల్లోషిప్ కు ఆదిలాబాద్ జిల్లాలో చిన్న గూడెంకు చెందిన ఆదివాసీ బిడ్డ మడావి అజయ్ ఎంపిక అయ్యారు. అజయ్ ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ ఫిలాసఫీ డిపార్ట్మెంట్ లో పీహెచ్డీ చేస్తున్నారు.

## పేదల సంక్షేమం మహిళా సాధికారతే లక్ష్యం

### - టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్




కూకట్ పల్లి: ఫిబ్రవరి 17(వాయిస్ టుడే): పేద ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను సమర్థవంతంగా కొనసాగిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 250 కుట్టుమిషన్లను మంగళవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక నాయకులతో కలిసి మహిళలకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందన్నారు. జనాభాలో సగమైన మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజం సుస్థిర అభివృద్ధి సాధిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలని రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అకండ జ్యోతికీ స్వాగతం పలికిన భువనగిరి పట్టణ ప్రథమ పౌరురాలు అధ్యక్షులు తంగెళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణం లోని స్థానిక డాల్ఫిన్ హోటల్ వద్ద శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి అకండ జ్యోతి కీ భువనగిరి పట్టణ ప్రథమ పౌరురాలు తంగేళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామి వారి ఆశీస్సులు పొంది ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భువనగిరి పట్టణ ప్రజలు అందరూ బాగుండాలని, గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పంటలు బాగా పండి,రైతులు పసిడి పంటలతో తులతూగాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంతోష కుమార్ కుందరావు రాజా రామ్,వైస్ ప్రెసిడెంట్ లు రమేష్ రెడ్డి, చింత రవి, సెక్రెటరీ రవికుమార్,గౌతమ్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాబు రెడ్డి,మరి రాజు, శ్రీనివాస్, చిన్ను తదితరులు పాల్గోన్నారు.



## పార్టీలకు అతీతంగా భువనగిరి మున్సిపల్‌ను అభివృద్ధి చేస్తా..

### - భువనగిరి పట్టణ ప్రథమ పౌరురాలు తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ ప్రథమ పౌరురాలు తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ లను భువనగిరి పట్టణానికి చెందిన పుర ప్రముఖులు మంగళవారం రోజు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు పార్టీ లకు అతీతంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వం లో భువనగిరి మున్సిపల్ అభివృద్ధి చేస్తా అని తెలిపారు 17 వార్డ్ కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ సన్మానం కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి,సురేష్ తదితరులు పాల్గోన్నారు.



భువనగిరి పట్టణం 12వ వార్డు కౌన్సిలర్ తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ లు మున్సిపల్ కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసి ప్రజలకు అభివాదం తెలియజేస్తున్న దృశ్యం.

- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి)

# సమాచార హక్కు ప్రజాస్వామ్య హక్కు

**డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు...**

**ప్రశ్నించడం తప్పు కాదు, చట్ట దుర్వినియోగం తప్పు...**

**ఈస్ట్ జోన్ డిప్యూటీ అదనపు డీసీపీ జే. నర్సయ్య**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాచార హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణాధారమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆరుకుల మహేందర్ గౌడ్ అధ్యక్షతన బాగ్ అంబర్‌పేట్ లోని భారత్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఆర్‌టీఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, విశిష్ట అతిథిగా ఈస్ట్ జోన్ డిప్యూటీ అదనపు డీసీపీ జే. నర్సయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వకలాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ అవినీతి రహిత పరిపాలన సాధనకు ఆర్‌టీఐ చట్టం సమర్థవంతమైన సాధనమని ఆయన అభిప్రాయపడ్డారు. పరిపాలనలో పారదర్శకత పెంపు, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం బలోపేతం, ప్రజా విశ్వాస స్థిరీకరణకు సమాచార హక్కు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థను ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని స్పష్టం చేశారు. ప్రశ్నించడం ప్రజాస్వామ్య బలానికి సూచిక అని, అయితే చట్ట దుర్వినియోగం వ్యవస్థకు హానికరమని హెచ్చరించారు. ఈస్ట్ జోన్ డిప్యూటీ అదనపు డీసీపీ జే. నర్సయ్య ప్రసంగిస్తూ, ప్రశ్నించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఆర్‌టీఐ ద్వారా సమాచారం సేకరణ చట్టబద్ధ ప్రక్రియలో భాగమని తెలిపారు. అయితే చట్ట పరిమితులను అతిక్రమించే చర్యలు చట్టవిరుద్ధంగా పరిగణించబడతాయని స్పష్టం చేశారు. చట్టాన్ని సద్వినియోగం చేయడం పౌరుల బాధ్యత అని, ఆర్‌టీఐ కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కార దిశగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమర్థవంతమైన అమలుతో ఆర్‌టీఐ ప్రజా పరిపాలనలో సమతుల్యత, బాధ్యతాభావాన్ని పెంపొందించగలదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గౌడ ఉద్యోగుల ప్రొఫెషనల్ అండ్ ఆఫిషియల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి సాయన్న, సామాజిక కార్యకర్తలు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, సుదర్శన్, తారకేశ్వరి, వీరేందర్ గౌడ్, నవీన్ కుమార్, అనిల్ కుమార్, భాను ప్రసాద్, సత్యనారాయణ, నాగ జ్యోతి, అభిషేక్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.




## మాజీ సీఎం కేసీఆర్ 72వ జన్మదిన వేడుక.. అమీర్ పేటలో బైక్ ర్యాలీ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 72 వ పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపుమేరకు అమీర్ పేట్ డివిజన్ లోని శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం, బల్కంపేట్ అమ్మవారి గుడిలో జన్మదిన సందర్భంగా కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజాలు, అర్చన, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డివిజన్ మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, ఆధ్వర్యంలో బల్కంపేట్ అమీర్ పేట్, సత్యం థియేటర్, మైత్రివనం చౌరస్తా, సారథి స్టూడియో, వైపు సాగుతూ తెలంగాణ భవన్ వరకి వందలాది మంది పార్టీ నాయకులు కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు పండుగ సంబరాల్లో భాగంగా మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నుండి పార్టీ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, సంతోష్ మణికుమార్, ప్రకాష్ గౌడ్, టిల్లు బాయ్, బాబా, వనం శ్రీనివాస్, కట్ట బలరాం, మల్లన్న గౌడ్, హరి సింగ్, గోపి లాల్, లహర్ సింగ్, దర్శన్ సింగ్, జోగేంద్ర సింగ్, చరణ్ జిత్ సింగ్, కోషిక కృష్ణ, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీలక్ష్మి, రాణికౌర్, నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హఫీజ్పేట్‌లో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

కొండాపూర్ (వాయిస్ టుడే): హైదరాబాద్ పరిధిలోని హఫీజ్పేట్ ప్రాంతంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ ఐక్యత, సామాజిక అభివృద్ధి, యువతలో చైతన్యం పెంపు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణ లక్ష్యాలతో ఈ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్నికల కమిటీ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా గాజుల మహేందర్ పటేల్, గౌరవ అధ్యక్షులుగా: వాసాల రాజు పటేల్, గౌరవ సలహాదారులు: సాధన వేణి రాజు పటేల్, తాడెం మహేంద్ర పటేల్ గౌరవ అధ్యక్షులు గా వాసాల రాజు పటేల్ అధ్యక్షులు గా గాజుల మహేందర్ పటేల్ ప్రధాన కార్యదర్శి గా బత్తుల రవి పటేల్ కోశాధికారి గా మంగళారపు చిన్న తిరుపతి పటేల్ లు ఉపాధ్యక్షులు మంగళారపు రజనీకాంత్ పటేల్, దేవులపల్లి బాలరాజు పటేల్, సుంకరి చందు పటేల్. కార్యదర్శి కాశెట్టి రమేష్ పటేల్ ప్రచార కార్యదర్శి: సుంకరి ఆంజనేయులు పటేల్ జాయింట్ సెక్రెటరీ కోలిపల్లి సతీష్ పటేల్ లను ఏకగ్రీవంగా

ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షులు గాజుల మహేందర్ పటేల్ మాట్లాడుతూ త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార తేదీన ప్రకటించి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు మంగళారపు లక్ష్మణ్ పటేల్, వాసాల వెంకటేష్ పటేల్, మామిడాల రాజు పటేల్ మంగళారపు తిరుపతి పటేల్, పెరుక పెద్ద బాలయ్య పటేల్, పెరుక దామోదర్పటేల్, పెరుక రమేష్ పటేల్,ఆకుల యాదగిరి పటేల్, బుడుగు తిరుపతి పటేల్, గుండ ప్రభాకర్ పటేల్, అల్లం యాదయ్య, సాధన వేని రాజుపటేల్,పిల్లి సంపత్ పటేల్, భామండ్ల మహేందర్పటేల్, మాజీ గౌరవాధ్యక్షులు కోనవేని రమేష్ పటేల్ అధ్యక్షులు పోగుల సత్యనారాయణ పటేల్ ప్రధాన కార్యదర్శి వాసాల శ్రీనివాస్



## సరూర్‌నగర్-3 సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం నూతన భవనంలోకి మార్పు



సికింద్రాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ కమిషనర్ (రాష్ట్ర పన్నులు), సరూర్‌నగర్-3 సర్కిల్ కార్యాలయం నూతన ప్రాంగణంలోకి మార్చబడింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, ఇప్పటివరకు మయూర్ కుశాల్ టవర్స్‌లో ఉన్న ఈ ప్రైవేట్ భవన కార్యాలయాన్ని నాంపల్లిలోని గగన్ విహార్ ఆఫీస్ కాంప్లెక్స్, 2వ అంతస్తులోకి తరలించారు. ఈ నూతన కార్యాలయాన్ని సరూర్‌నగర్ డివిజన్ జాయింట్ కమిషనర్ (రా) పి. నయనార్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఇకనుండి కార్యాలయ కార్యకలాపాలన్నీ నాంపల్లిలోని గగన్ విహార్ ప్రాంగణం నుండే కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్-3 సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ (రా) బి. శ్యామ్ ఇతర శాఖా సిబ్బంది పాల్గొన్నారు. పన్ను చెల్లింపుదారులు, సంబంధిత వ్యక్తులు ఈ మార్పును గమనించి, ఇకపై పాత భవనానికి కాకుండా నాంపల్లిలోని నూతన కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా కోరారు.

## మర్యాదపూర్వకంగా ఉపరాష్ట్రపతిని కలిసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ...



సికింద్రాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): భారత ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ ను మంగళవారం రోజు న్యూఢిల్లీలోని తన నివాసంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు తన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని ప్రస్తుత సామాజిక-ఆర్థిక పరిస్థితులు, వివిధ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, జాతీయ ప్రాధాన్యత గల అంశాలపై సానుకూల చర్చ జరిగినట్లు. దేశాభివృద్ధి దిశగా కేంద్ర-రాష్ట్ర సమన్వయం, ప్రజాసేవలో పారదర్శకత, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి విషయాలపై అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఉప రాష్ట్రపతి కి శుభాకాంక్షలు తెలియజేసి, దేశ ప్రగతికి ఆయన నాయకత్వం మరింత దోహదపడాలని ఆకాంక్షించారు.



## చిక్కడపల్లి ఆంజనేయ స్వామి దర్శించుకున్న పిసిసి అధ్యక్షుడు

**కళ్యాణ మండప సుందరీకరణకు హామీ...**


సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): చిక్కడపల్లి వివేక్ నగర్ లోనీ ఆంజనేయ స్వామి దేవాలయ కల్యాణ మండపాన్ని సుమారు 25 లక్షల రూపాయలతో సుందరీకరిస్తానని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఆలయ కమిటి చైర్మన్ జానకి సుధాకర్ కు సూచించారు. ఈ మేరకు మంగళవారం చిక్కడపల్లి వివేక్ నగర్ లోనీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సతీసమేతంగా ఆయన సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యమని అభిప్రాయ పడ్డారు. పిసిసి అధ్యక్షునికి ఆలయ పండితులు బుగ్గ లక్ష్మీపతి శర్మ, కందాల వేంకటాద్రిలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామికి ఆయన పూజలు చేసి ఆలయంలో జరుగుతున్న వెండి తాపడం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నమ్మి కొలచిన వారికి కొంగుబంగారం వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి అని పేర్కొన్నారు. వివేక్ నగర్ ఆంజనేయ స్వామి ఆలయంతో 32 ఏళ్ళ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. పండితుల వేద ఆశీర్వచనం తదుపరి ఆలయ పునర్నిర్మాణ కమిటి చైర్మన్ జానకీ సుధాకర్, కార్యనిర్వహణ అధికారి మాచర్ల దేవనాథంలు మహేష్ కుమార్ గౌడ్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందడి అరవింద్ కుమార్ యాదవ్, మాజీ చైర్మన్ నాగభూషణం, కమిటీ సభ్యులు నెల్లి శ్యాంకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ గౌతమ బుద్ధుని ఆశయ సాధనకు కృషి చేయాలి

**ప్రముఖ బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్**

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17(వాయిస్ టుడే ): బౌద్ధమతంలో నైతిక జీవనానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన ఐదు ప్రాథమిక సూత్రాలు హింస, దొంగతనం,అబద్ధాలు,కామ వికారం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ శాంతియుత సమానత్వంతో కూడిన జీవనం సాగించాలని ప్రముఖ బాలీవుడ్ నటుడు బుద్ధిష్ట్ గగన్ మాలిక్ తెలిపారు. బుద్ధ దమ్మయాత్ర మూడవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కర్ణాటక నుండి హైదరాబాద్ బుద్ధ భవన్ వరకు 80 మంది బుద్ధిష్టులు,బుద్ధ బిక్షులు 450 కిలోమీటర్ల పాదయాత్రను తొమ్మిది నెంబర్ జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. 450 కిలోమీటర్లు ఈ పాదయాత్రలో భాగంగా బుద్ధిష్టులు హైదర్ నగర్ గ్రామానికి చేరుకోవడంతో హైదర్ నగర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారికి ఘనంగా పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుద్ధిష్టులు ప్రముఖ బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధిష్టులు, గగన్ మాలిక్ లు మాట్లాడుతూ బుద్ధుని యొక్క సూక్తులను బుద్ధుని యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ డాక్టర్.అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టిడిపి, సాద మహేష్, గౌరవ సభ్యులు ఐడిపిఎల్ నరసింహ, సాద బాలయ్య,సాద కృష్ణ,సాద రమేష్,సాద చిన్న మహేష్, సాద దానయ్య,సాద రాజు, సాద విజయ్, సాద ఆంజనేయులు, సాద వెంకటేష్,యేసు తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆలయంలో మాజీ సీఎం కేసీఆర్ పేరుపై ప్రత్యేక పూజలు...

**తెలంగాణ మరోసారి సస్యశ్యామలం కావాలంటే కేసీఆర్ తిరిగి మళ్ళీ సీఎం కావాలి..**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన పురస్కరించుకొని బన్సీలాల్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మారావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేష్, ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం (రాజు) ఆధ్వర్యంలో డివిజన్ పరిధి భోలక్పూర్ లోని శ్రీ దుర్గా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో కే.సీ.ఆర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యుల గోత్ర,నామాలపై ప్రత్యేక అర్చన పూజలు, శివలింగానికి పంచామృతాల అభిషేకం భక్త శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రధాన ద్వారం ముందు గుర్రం పవన్ కుమార్ గౌడ్ కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మీడియా ముఖంగా మాజీ సీఎం కేసీఆర్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు అష్ట ఆరోగ్యాలతో వర్ధిల్లాలని, కోరుకుంటూ తిరిగి 2029లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. తొలి ముఖ్యమంత్రిగా పదేళ్ల పరిపాలన ప్రజల్లో చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రతి కుటుంబంలో వృద్ధులకు అండగా ఇంటికి పెద్ద కొడుకుల, పిల్లలకు మామయ్యగా, చంటి పిల్లలకు తాతగా వరుసలతో పిలిపించుకునే స్థాయిలో నిలిచిపోయే విధంగా సుపరిపాలన అందించిన చరిత్ర ఒక కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం. మహేందర్ కుమార్, డివిజన్ సీనియర్ నాయకులు ఎం.ఆర్ రాంబాబు, టి. వెంకటరమణ, ఆలయ మాజీ చైర్మన్ శ్రీరాములు, మహిళా నాయకురాలు నిమ్మ నాగలక్ష్మి, ఎం.ఎన్.ఆర్, హరి చారి, సదానంద్, వేద పండితులు రాజు పంతులు, శివ పంతులు, రాజు ఉన్నారు.





# అత్యాశకు పోవద్దు, సైబర్ మోసగాళ్ల బారిన పడొద్దు

## చిక్కడపల్లి ఏసిపి ఎల్ రమేష్ కుమార్...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ల బారిన పడొద్దని చిక్కడపల్లి ఏసిపి ఎల్. రమేష్ కుమార్ సూచించారు. ఈ మెరకు మంగళవారం సాయంత్రం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ లో చిక్కడపల్లి పోలీస్, వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ సుందరయ్య పార్క్ ప్రెసిడెంట్ ఎస్ మనోహర్ రెడ్డి ల అధ్యక్షతన హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సందేశం మేరకు ప్రజలకు జాగృత్ హైదరాబాద్, సురక్షిత్ హైదరాబాద్ అనే ప్రజా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి ఎల్ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేసే సైబర్ నేరాలు వివిధ రకాలుగా జరుగుతున్నాయన్నారు. వాటిలో ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్, ఓటిపి, కేవైసీ, డిజిటల్ అరెస్ట్, సెక్స్టోర్ష న్ , హనీ ట్రాప్, ఓఎల్ఎక్స్, జాబ్, వీసా బిజినెస్, వాట్సాప్ డీపీ, పలు రకాల సైబర్ క్రైమ్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ అవగాహన కల్పించారు. ప్రతి కాల్, మెసేజ్, లింకును ఆలోచించి మాత్రమే స్పందించాలన్నారు. ప్రతి ఒక్కరి తమ,తమ జాగ్రత్తే మేలు అని,నిర్లక్ష్యం వహిస్తేనే నష్టమన్నారు. అనుమానస్పద కాల్స్, లింక్స్, యాప్లను నమ్మొద్దు అన్నారు. ఓటిపిలు, పాస్వర్డ్ , బ్యాంకు వివరాలు ఎవరితోనో పంచుకోవద్దని, బలమైన పాస్వర్డ్ వాడాలని తెలిపారు. యువత మహిళలు, ప్రతి ఒక్కరు అవసరంలేని సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత సమాచారం పంచుకోకుండా అపరిచితులకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా అపరిచితులు పంపించే లింకులు, ఏపీకే ఫైళ్లను ఎట్టి పరిస్థితులను ఓపెన్ చేయొద్దు అన్నారు.పోలీస్ ఒక్కరే కారు ప్రజలు సమాజం ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రతి ఇంట్లో సామాజిక బాధ్యతగా సిటీ పోలీస్ కమిషనర్ పిలుపు మేరకు సైబర్ శింబగా ఉండి భాగస్వాములు కావాలన్నారు.సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ మల్లేశం, ఎస్సైలు అభిలాష్, కరీం, హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్, పోలీస్ సైబర్ వారియర్స్ జౌర ఫాతిమా, పోలీస్ సిబ్బంది,వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ సుందరయ్య పార్క్ ప్రెసిడెంట్ ఎస్ మనోహర్ రెడ్డి. ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వి నాగభూషణం, పాస్ట్ఏవిపి కందూరి కృష్ణ, డి జి ఈ శైలజ మోహన్, ఫాస్ట్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, వివేకానంద్, నిరంజన్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి పార్క్ పార్క్ వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కరీంనగర్ మేయర్ పీఠంను దక్కించుకున్న బీజేపీ

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి ఎనలేనిది

## బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కే గీత మూర్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే) : కరీంనగర్ మేయర్ పీఠంను బీజేపీ దక్కించుకోవడం పట్ల బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కే గీత మూర్తి హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ పట్టణ మేయర్ గా కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ గా సునీల్ రావు లను ఎన్నుకోవడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్, నేరేడ్ మెట్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ ఎస్, ఎంఐఎమ్ లు కలిసి ఎంత నాటకం చేసినా చివరికి మేయర్ పీఠం ను బీజేపీ గెల్చుకుందని గీతా మూర్తి పేర్కొన్నారు. ఈ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి బీజేపీ పీఠాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేసిందని, కానీ ధర్మం మా వైపే ఉంది కాబట్టి బీజేపీ గెలిచిందని ఆమె అన్నారు. 2005 లో బండి సంజయ్ కుమార్ మొదటి సారి కరీంనగర్ లో కార్పొరేటర్ అయిన తర్వాత ప్రస్తుతం మేయర్ పీఠం బీజేపీ కైవసం చేసుకోవడం గొప్ప అనుభవం అని ఆమె చెప్పారు. గత నెల రోజుల నుండి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తాను కరీంనగర్ లోనే ఉండి పార్టీ విజయానికి దోహదం చేశారని ఆమె ఆనందం వ్యక్త పరిచారు. ఇక పై పట్టణ అభివృద్ధికి మేయర్, డిప్యూటీ మేయర్ లు పని చేస్తారని అన్నారు. ఎన్నికల క్యాంపెయిన్ లో హైదరాబాద్ నుండి, జిల్లాల నుండి బీజేపీ నేతలు, కార్యకర్తలు వచ్చి మున్సిపల్ ఎన్నికల్లో పని చేశారని తెలిపారు. కరీంనగర్ పట్టణ ఓటర్లకు, ప్రజలకు ఈ సందర్భంగా గీతా మూర్తి ధన్య వాదాలు తెలిపారు. గీతామూర్తి తో పాటు బీజేపీ నేతలు కరుణ శ్రీ, అంజలి దేవి, పద్మజా రెడ్డి, మన్నె శ్రీనివాస్, రాజి రెడ్డి, మల్లికార్జున, గోల్కొండ జిల్లా నుండి దశ రథ లక్ష్మీ, అరుణ, లక్ష్మీ తదితరులు దాదాపు 20 రోజులు కరీంనగర్ లో ఉండి ప్రచారం చేశారని ఆమె అన్నారు. అలాగే స్థానిక నేతలు సురేందర్ రెడ్డి, అరుణా రెడ్డి, డాక్టర్ సునీల్ మంగళం, సులోచన, సుమ, సురేశ్, శ్రీనివాస్ తదితరులు ప్రచారం లో సహాయం అందించారని గీతా మూర్తి పేర్కొన్నారు. కరీంనగర్ లో బీజేపీ విజయంతో జూన్ లో జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ కాషాయ జెండా ఎగుర వేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# నల్ల పోచమ్మ ఆలయంలో నవగ్రహ హోమం, అన్నదానం

హైదరాబాద్, ఫిబ్రవరి 17: వాయిస్ టుడే : అమావాస్య సందర్భంగా, కోటి రాణి పార్క్ సమీపంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మంగళవారం శాంతి, సమాజ శ్రేయస్సు కోసం దైవిక ఆశీస్సులు కోరుతూ పవిత్రమైన నవగ్రహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, ఆలయ కమిటీతో కలిసి, ఆలయంలో ఉన్న భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రభు బిరాదార్, గోవర్దన్ లాల్, సునీల్, రవి కుమార్, ప్రవీణ్ యాదవ్, రామేశ్వర్ మిశ్రా, వీరేందర్ అవస్థి, నరేష్, ప్రముఖ సభ్యులు భక్తులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు, సమాజ సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది.



# వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో తొర్రూర్‌లో ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు



తొర్రూర్: వాయిస్ టుడే : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా తొర్రూర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తొర్రూర్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదినాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో “హ్యాపీ బర్త్ డే కేసీఆర్ సార్”, “లాంగ్ లివ్ కేసీఆర్”, “బీఆర్ఎస్ జిందాబాద్”, “కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.



# తొర్రూర్ మునిసిపాలిటీని కాంగ్రెస్ అక్రమంగా కైవసం చేసుకుంది: వద్దిరాజు రవిచంద్ర ఎంపీ

తొర్రూర్ (వాయిస్ టుడే) : తొర్రూర్ పట్టణ ప్రజల తీర్పునకు వ్యతిరేకంగా భారత జాతీయ కాంగ్రెస్ అక్రమ పద్ధతుల్లో మునిసిపాలిటీని కైవసం చేసుకోవడం తీవ్ర బాధాకరమని భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్‌ను గెలిపించారని తెలిపారు. మునిసిపాలిటీలో 9 మంది కౌన్సిలర్లు గెలిపించినప్పటికీ పట్టణ ప్రజల అభీష్టాన్ని అధికార పార్టీ నాయకులు ఖాతరు చేయకుండా కుట్రలు, కుతంత్రాలతో కౌన్సిల్‌ను కైవసం చేసుకోవడం అభ్యంతరకరమని అన్నారు.

మంగళవారం తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవిచంద్ర, మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీ లోకసభ సభ్యురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. సరిపడా సంఖ్యాబలం లేకున్నప్పటికీ తొర్రూర్ మునిసిపల్ కౌన్సిల్‌ను ఎలాగైనా దక్కించుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్ని, సోమవారం పోలీసులతో యుద్ధ వాతావరణం సృష్టించి ఎన్నికను వాయిదా వేయించారని రవిచంద్ర ఆరోపించారు. లోకసభ సభ్యురాలు కడియం కావ్య గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఎక్స్‌అఫీషియో మెంబర్‌గా కొనసాగుతూ నిబంధనలకు విరుద్ధంగా తొర్రూరులో తిరిగి నమోదు చేయించుకోవడం శోచనీయమని ఆయన విమర్శించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను మీడియా ప్రతినిధులకు చూపించారు. అన్ని వర్గాల ప్రజలు తమ పక్షానే ఉన్నారని, వాస్తవంగా మరియు నైతికంగా బీఆర్ఎస్ విజయం సాధించిందని, కాంగ్రెస్ అనైతికంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.



# అన్ని దానాల కంటే అన్న ప్రసాదం గొప్ప: గంధం జ్యోష్ణ

## అనంత శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

## అనంత శక్తి సమితి వారి అన్నప్రసాదానికి అపూర్వ స్పందన

ఉప్పల్ (వాయిస్ టుడే ): అన్నదానం చేయడం వల్ల వేలాది యజ్ఞాలు చేయడం కంటే ఎక్కువ పుణ్యఫలితం కలుగుతుందని ఇది గత కర్మలను తొలగించి, దైవానుగ్రహాన్ని ఆకర్షిస్తుందని అనంత శక్తి సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ తెలియజేశారు. ఈ మేరకు రామంతపూర్ డివిజన్ ఆర్టిసి కాలనీలో అనంత శక్తి సేవ సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమానికి రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత శక్తి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్ని దానాల్లో కంటే అన్నప్రసాదం చాలా గొప్పదని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎంతో మందికి మనం సేవ చేసిన వాళ్లమవుతామని సమాజంలో డబ్బులు ఉన్నా కూడా పదిమందికి అన్నం పెట్టాలంటే ఎంతో అదృష్టం ఉండాలని అలాంటివారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారికి సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత ను ప్రోత్సహించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ సందర్భంగా అనంత శక్తి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ అన్నదానం అనేది అన్ని దానాల్లోకెల్లా మొదటిదన్నారు ఇది మహాదానంగా పరిగణించబడుతుందని తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అన్నాద్ భవన్తి భూతాని అని చెప్పినట్లుగా, ఆహారం సమస్త సృష్టిని పోషిస్తుందని గుర్తుచేశారు. ప్రతీ అమావాస్యకు అనంత శక్తి సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన ప్రసాద కార్యక్రమానికి అపూర్వస్పందన వస్తుందని తెలియజేస్తూనే, ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అనంత శక్తి సమితి అధ్యక్షులు కొండ్రాన్ పల్లి గిరిబాబు, కమిటీ సభ్యులు డాన్ బిక్షపతి, వరకవి నాగరాజు, ప్రకాష్, రవి శంకర్ గౌడ్, సుందర్ కల్లూరి, రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూరం శంకర్, దయాకర్ రెడ్డి,చాంద్ పాషా, మనీష్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీ సాధికారిత సంఘం నేతలు



వేములవాడ, ఫిబ్రవరి 18: (వాయిస్ టుడే): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం అన్యాయమని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములవాడలో జరిగిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో కేవలం 17 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ బీసీలు 39.5 శాతం స్థానాలు గెలుచుకున్నారని తెలిపారు. అలాగే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో 31.4 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ బీసీల ఐక్యతతో 60.90 శాతం స్థానాలను సాధించడం బీసీల రాజకీయ చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 105 మున్సిపాలిటీల్లో 64 మంది బీసీ చైర్మన్లు, ఏడు కార్పొరేషన్లలో నలుగురు బీసీ చైర్మన్లు గెలవడం బీసీల బలాన్ని చాటిందన్నారు. ప్రభుత్వం స్థానిక ఎన్నికలు, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా దామాషా ప్రకారం హక్కుగా రావాల్సిన వాటా కోసం పోరాటం కొనసాగుతుందని, “మా ఓట్లు మాకే -- మా సీట్లు మాకే” అనే నినాదంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కేంద్ర నిధుల సాకుతో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారని, అదే కారణంతో పరిషత్ ఎన్నికలకు సిద్ధమవడం వల్ల రాష్ట్రంలో సుమారు రెండు కోట్లకు పైగా బీసీల హక్కులు దెబ్బతింటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు ఊరుకోరని హెచ్చరించారు. ఎంపీలు కేంద్రాన్ని ఒప్పించి బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదింపజేయాలని, లేకుంటే రాజీనామాలు చేసి బీసీ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు తూపూకారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్తో పాటు పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

## ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ లీగల్ సెల్ విభాగం

వరంగల్, ఫిబ్రవరి 17: (వాయిస్ టుడే): వరంగల్ ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో.. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని, మంగళవారం బిఆర్ఎస్ లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది గుర్రాల వినోద్ కుమార్ నేతృత్వం లో హనుమకొండ లోని బిఆర్ఎస్ లీగల్ సెల్ కార్యాలయంలో.న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణి చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ లాంగ్ లివ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ జనార్ధన్ గౌడ్ గణేష్ రంజిత్ పత్రిక ముఖంగా గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో బిఆర్ఎస్ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ గోకికర్ శివరాజ్ సీనియర్ న్యాయవాదులు, సహోదర్ రెడ్డి,తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్,వద్ది రాజ్ గణేష్,శ్యామ్ సుందర్ రావు, సోమేశ్వర్ రావు, చింతం సదానందం, ములుగూరి రంజిత్, నబి, వసంత్, వెంకటేశ్వర్ రావు బి, సిద్ధం యుగేందర్, వెంకట రమణ,శ్రీరాం కిరణ్, వెనుపటేల్, నాయిని రవి,శ్రీ రామ్,కొండయ్య, ఎలామాద్రి రవి,అనిల్ నాయక్, రమేష్, నాగరాజు తది తర న్యాయవాదులు పాల్గొన్నారు.





# కౌన్సిలర్లను సన్మానించిన పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్

హుజూరాబాద్, ఫిబ్రవరి 17: వాయిస్ టుడే : హుజురాబాద్ పట్టణంలో.. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో.. కౌన్సిలర్లుగా విజయం సాధించిన పలువురిని, పిఆర్టియు తరపున పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్(ఆర్కే) ఘనంగా సన్మానించారు. తొలత మాజీ పురపాలక సంఘం చైర్మన్ బ్రహ్మాచారి కుమార్తె 22వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి శ్రీలేఖ ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అలాగే 27 వ వార్డు కౌన్సిలర్ కోయల్ కార్ భారతి-బాలాజీ(అరె కటిక) లను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా 26వ వార్డు కౌన్సిలర్ కేశిరెడ్డి లావణ్య-నరసింహారెడ్డి లను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ మాట్లాడుతూ.. హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు, ఇతర పార్టీల నుండి ఎన్నికైన కౌన్సిలర్లకు పిఆర్టియు రాష్ట్ర నేత ఆర్కే వెంకటేష్ శుభాకాంక్షలు.. అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ఎన్నికల విజయవంతం కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి ప్రణవ్ బాబుకు, స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి, హుజురాబాద్ పట్టణ ప్రజలకు, పోలీస్ అధికారులకు, అధికారులకు, ఎన్నికల సిబ్బందికి ఈ సందర్భంగా ఆర్కే వెంకటేష్ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. కౌన్సిలర్ల విజయం ప్రజల విజయమని, పదవికే వన్నె తీసుకువస్తూ.. ప్రజా పాలన అందించాలని, హుజురాబాద్ పట్టణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని, రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందుతూ పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆర్కే వెంకటేష్ ఆకాంక్షించారు. ఆయన వెంట పిఆర్టియు నేతలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యాంశాలను ఇన్నోవేటివ్‌గా బోధించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**అసంపూర్తిగా, నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలపై అసంతృప్తి..**

**ఉపాధ్యాయులకు హెచ్చరిక..**

**కమలాపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు సృజనాత్మకంగా బోధించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకొని ముఖ గుర్తింపు విధానంలో హాజరు నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆరు మరియు పదో తరగతుల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి బోధన విధానంపై అభిప్రాయాలు అడిగారు. 'లెట్స్ ఎన్ రిచ్ ఇంగ్లీష్' పాఠ్యాంశ బోధనను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ఆంగ్ల ప్రావీణ్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు విద్యార్థులకు స్పష్టంగా అర్థమవుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో కూడా అన్ని తరగతులను పరిశీలించిన కలెక్టర్ ఐదో తరగతి విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించి వారి పఠన నైపుణ్యాలను పరీక్షించారు. పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత,తాగునీటి సదుపాయాలు, వంటగది మరియు మరుగుదొడ్ల నిర్మాణ స్థితిని పరిశీలించారు. అసంపూర్తిగా,నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వాటి వివరాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని డీఈఓను ఆదేశించారు. క్లాస్ రూంలు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థులను బయట కూర్చో బెట్టడం సరికాదని హెచ్చరించారు. పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా, సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూ చించారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదాల సరైన ఉచ్చారణ,అర్థ వివరణతో పాటు ఆంగ్ల పదాలను తెలుగులో సరిగ్గా అనువదించి బోధించాలని తెలిపారు. విద్యార్థులు చదివింది అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఈవో ఎల్.వి.గిరి రాజ్ గౌడ్,తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఎంఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం చిరస్మరణీయం

హన్మకొండ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 17 : వందేమాతరం 150 వ జయంతోత్సవాల్లో భాగంగా భారత్ వికాస్ పరిషత్ ( బి వి పి ) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ విద్యారణ్య పూరి లోని భారతి విద్య భవన్ హైస్కూల్ లో విద్యార్థులకు క్యాలెండర్లు ( కాలమానం ) ను పంపిణీ చేశారు.స్వతంత్ర సమరయోధుల చిత్ర పటాల తో పాటు, వందే మాతర గేయం పూర్తి పాఠం తో రూపొందించిన ల్యామినేట్ మల్టీ కలర్ క్యాలెండర్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి వి పి కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతోమంది వందే మాతరం స్ఫూర్తితో తమ ప్రాణాలను త్యాగం చేశారాని,వారందరు చిరస్మ రనీయులనీ అన్నారు.పాఠశాల కరస్పండెంట్ తక్కళ్లపల్లి బుచ్చిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశం లో బి వి పి జాయింట్ సెక్రటరీ మాడ్గుల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి ని పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో కార్యక్రమ కన్వీనర్ వి సి రామారావు, వివేకానంద ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనుమకొండలోని పోగ్రేస్ హైస్కూల్, లయోలా హైస్కూల్, విద్యాధరి హై స్కూల్ లో విద్యార్థుల కు క్యాలెండర్ల ను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల కరెస్పాండెంట్లు ఆశిష్ రెడ్డి, (పోగ్రేస్ )సంతోష్ రెడ్డి (లాయోల) వై వి రావు ( విద్యాదరి ) పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదే..

**ఫలితాలు తారుమారు చేశారు.. భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదే**

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**



హనుమకొండ,వాయిస్ టుడే: ఇటీవల జరిగిన వర్ధన్నపేట మునిసిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ తెలిపారు మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని వీవీ= ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆరూరి రమేష్ మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగిరిందనే విషయం ప్రజలందరికీ తెలుసని స్పష్టం చేశారు. 12 వార్డులకు గాను బిఆర్ఎస్ 6 వార్డులు గెలిస్తే కాంగ్రెస్ 4 మాత్రమే గెలిచిందన్నారు. ఒకటి తామే గెలిచినా తారుమారు చేశారని ఆరోపించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ దేనని,తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని.. మొన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని ఆరూరి రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాదిగలకు అండగా ఉంటాం..

**అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం**

**మృతుడి కుటుంబానికి నిత్యావసరాల సహాయం**



కాజీపేట,వాయిస్ టుడే: కాజీపేట లోని మాదిగల కుటుంబాలకు అండగా ఉంటామని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు ఇటీవల కాజీపేట 63వ డివిజన్ ఏఆర్ నగర్ కాలనీకి చెందిన కటుకూరి హంసరాజు మాదిగ గుండెపోటుతో మరణించగా అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించినారు. ఈ సందర్భంగా అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పసునూరి మనోహర్ మాదిగ మాట్లాడుతూ కాజీపేట పట్టణంలో మాదిగ జాతి అభివృద్ధి విషయంలో అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ముందుండి పనిచేస్తుందని అన్నారు మృతుడికి చిన్నపిల్లలు ఉండడంతో భవిష్యత్తులో పిల్లల చదువుల విషయంలో సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుంధతి మాదిగ సంక్షేమ సంఘం చైర్మన్ బొడ్డు దేవయ్య,కన్వీనర్ మేకల మల్లికార్జున్,కో కన్వీనర్ రామగిరి శ్రీనివాస్,రేణికుంట్ల ఉమా మహేష్,పోగుల రాకేష్,బరిగెల వినయ్,కుమార్,కోశాధికారి కొండ్ర తిరుపతి,గాజుల విజయ్,ఆర్గనైజర్లు వనపాకల రాజేందర్, కవ్వంపల్లి మోహన్ రావు,నదునూరి సాయి,కాదాసీ లక్ష్మణ్,గాదె సామిల్,నదునూరి రాజేశ్వరరావు,నందిపాక శంకర్,నదునూరి శ్రీనివాసరావు,ఆరూరి కుమారస్వామి,పసునూరి ఎల్లయ్య,బరిగెల కుడి స్వామి,కట్కూరి అరుణ్,కట్కూరి శ్రీనివాస్,తదితరులు హాజరై మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

**సహాయం అందించిన కార్పొరేటర్..**

మృతుడు కట్కూరి హంసరాజ్ కుటుంబాన్ని స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలి పరామర్శించి వారి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం అందించారు. కాజీపేటలోని ప్రతి పేద కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీనిచ్చారు.

## నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పొరేషన్ పాలక మండలికి శుభాకాంక్షలు

**ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలి**

**అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) ఫిబ్రవరి 17: నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పొరేషన్ పాలక వర్గానికి సిపిఎం జిల్లా కమిటీ శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రకటన విడుదల చేశారు.తొలి కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్లకు శు భాకాంక్షలు తెలిపారు.నూతన పాలకవర్గం ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు కొత్తగా కార్పొరేషన్ ఏర్పాటు కావడం అందరూ కొత్తగా ఎన్నిక కావడం వలన పరిపాలన అవగాహన రావడానికి సమయం పడుతుందని,అందుకని రాజకీయ పార్టీలు,మేధావులు నూతన పాలక వర్గానికి అవసరమైన సలహాలు, సహకారాలు అందించాలని కోరారు.పాల్వంచ కొత్తగూడెం రెండు పట్టణాలతో పాటు కార్పొరేషన్లో భాగమైన సుజాత నగర్ ప్రాంతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకమైన పాలన అందించాలని కోరారు. కార్పొరేషన్ లో జరిగే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమానికైనా సిపిఎం సహకారం ఉంటుందని అన్నారు. అదే సమయంలో ప్రజలకు నష్టం చేసే అంశాల పట్ల ప్రశ్నిస్తామని అన్నారు.నూతన కార్పొరేషన్ లో సిపిఎంకు ప్రాతినిధ్యం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చే విధంగా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగిస్తామని తెలిపారు.



## ఆహార నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలి

**హోటల్స్ లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి**

**హోటల్స్,రెస్టారెంట్లు,ఫుడ్ కోర్టులు,హాస్టల్స్‌పై వారానికి 3రోజుల తనిఖీ**

**జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో కలెక్టర్**

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: జిల్లాలోని గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హోటల్స్,రెస్టారెంట్లు,ఫుడ్ కోర్టులు,హాస్టల్స్‌పై ఆహార నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసేలా సంయుక్త తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి తదితరులతో కలిసి కలెక్టర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఫుడ్ సేఫ్టీ,మున్సిపల్,వైద్య ఆరోగ్య,పౌర సరఫరాలు,జిల్లా పంచాయతీ,మిషన్ భగీరథ,విద్యా శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీ జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలు,జారీ చేసిన లైసెన్సులు,తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హోటల్స్,రెస్టారెంట్లు,ఫుడ్ కోర్టులు,హాస్టల్స్‌పై ఫుడ్ సేఫ్టీ మరియు మున్సిపల్ అధికారుల సంయుక్త బృందాలతో వారానికి కనీసం మూడు రోజులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వారాంతంలో తనిఖీల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు. ఆహార పదార్థాల నాణ్యత Food Safety and Standards Authority of India (FSSAI) నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ట్రేడ్ లైసెన్సులు,ఖీూూ× లైసెన్సులు చెల్లుబాటు అయ్యేలా ఉన్నాయా లేదా అనేది తనిఖీ చేయాలని అన్నారు. హోటల్స్,హాస్టల్స్‌లో ఉపయోగించే తాగునీరు,ఆర్ఓ వాటర్ ప్లాంట్ల పనితీరును తరచుగా తనిఖీ చేయాలని,అవసరమైతే నీటి నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించాలని సూచించారు. ఆహార పదార్థాలతో పాటు వంటగదులు,నిల్వ గదులు,పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు విక్రయించే స్ట్రీట్ వెండర్లు తప్పనిసరిగా అనుమతులు,లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా హోటల్స్,తినుబండార కేంద్రాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని..అవసరమైతే ఆహార నమూనాలను పరీక్షలకు పంపాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆహార నాణ్యతపై రాజీ ఉండకూడదని,నిబంధనలు పాటించని యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య,డీఈవో గిరిరాజ్ గౌడ్,డిసిఎస్ఓ వాజిద్ అలీ,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్

**వైస్ చైర్మన్‌గా పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవ ఎన్నిక**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి): భువనగిరి మున్సిపల్ చైర్మన్‌గా తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ప్రకటించారు. ప్రభుత్వ అధికారులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 11 గంటలకు భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో 35 మంది కౌన్సిలర్లు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నూతన కౌన్సిలర్లకు ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అధికార పార్టీకి చెందిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికకు సంబంధించిన సీల్డ్ కవర్లను ఎన్నికల అధికారికి అందజేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పత్రాలు జారీ చేయగా, అధికార పార్టీ కౌన్సిలర్లు 22 మంది ఏకగ్రీవంగా తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పేరును చైర్మన్‌గా, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు పేరును వైస్ చైర్మన్‌గా ప్రతిపాదించారు. చైర్మన్ పదవికి కౌన్సిలర్లు పోలిశెట్టి అనిల్, పచ్చర్ల జగన్ ప్రతిపాదనలు చేయగా, వైస్ చైర్మన్ పదవికి బింగి నరేష్, నజియా బేగం ప్రతిపాదించారు. దీంతో ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి భాస్కర్ రావు ప్రకటించారు. కార్యక్రమంలో 33 మంది కౌన్సిలర్లు చప్పట్లతో అభినందనలు తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారి సర్టిఫికెట్లు అందజేసి పూలమొక్కలు అందించారు.

**చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి**

ప్రజా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఉమ్మడి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సహచర కౌన్సిలర్లు, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

**వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల**

పట్టణ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన నాయకులకు, కౌన్సిలర్లకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

"భువనగిరి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం... ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు, మీ ఇంటి గుమ్మం ముందు ఉంటాం" అని నూతన చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ తెలిపారు.

## 21న తొర్రూర్ నుండి గోవాకు ఆర్టీసి ప్రత్యేక సర్వీస్

**తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి**



వాయిస్ టుడే– తొర్రూర్ ఫిబ్రవరి 17: ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో కల్పించడానికి తొర్రూర్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో విహారయాత్రలకు ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నట్లు తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21వ తేదీన సూపర్ లక్సరీ బస్సు రాత్రి 9.00 గంటల కు బయలుదేరి మూర్డేశ్వర్, గోకర్ణ మీదుగా గోవా లోని కళంగాట్ బీచ్, బాగా బీచ్ లను సందర్శించుకుని 24న రాత్రి కి బస్సు తొర్రూర్ కు చేరుకుంటుదని టికెట్ ఒకరికి 6000/– ఉంటుందని ఆమె తెలిపారు. బస్సు లో సీట్లు ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకొనే అవకాశం కల్పించబడినది అని చెప్పారు. సర్వీస్ నెంబర్– 90060, పూర్తి వివరాలకు ఫోన్ 9959226053,7032182456లో సంప్రదించలన్నారు.



## తొర్రూర్ మున్సిపల్ చైర్మన్‌గా తూణం శ్రావణ్

**తొర్రూరు మున్సిపల్ కాంగ్రెస్ కైవసం**

తొర్రూర్ ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే) : తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సాధించి పాలనను కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్‌గా తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్‌గా సోమా రజిని రాజశేఖర్ ఎన్నికయ్యారు.. విజయం అనంతరం గెలిచిన అభ్యర్థులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. విజయం సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "చివరికి ధర్మం గెలిచింది" అని వ్యాఖ్యానించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే కలిసి తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా కార్యకర్తలతో కలిసి విజయోత్సాహం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ --- తొర్రూరు ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి ఇచ్చిన మద్దతుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పట్టణ సమస్యల పరిష్కారం కోసం కొత్త చైర్మన్, వైస్ చైర్మన్ సమర్థంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి వర్గానికి అందుబాటులో ఉండే విధంగా పాలన కొనసాగించాలని సూచించారు. తొర్రూరు పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి గోస తీర్చిన ధీరుడు కేసీఆర్

**తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన కేసీఆర్**

**ప్రభుత్వ మాజీ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్**

**నిరుపేద విద్యార్థులు ఇద్దరికి ఫీజు చెల్లించిన వినయ్ భాస్కర్**

హనుమకొండ,వాయిస్ టుడే: ఆంధ్ర పాలకుల నుంచి తెలంగాణ తల్లి గోస తీర్చిన ధీరుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రభుత్వ మాజీ చీఫ్,హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం కేసీఆర్ 72 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ భద్రకాళి అమ్మవారికి వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు చేశారు. కేసీఆర్ గోత్ర నామాలతో వారి కుటుంబ సభ్యుల పేరిట అర్చనలు చేశారు. అనంతరం దేవాలయ ఎదుట ఉన్న నిరుపేదలకు దుప్పట్లు పంచిపెట్టారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శాసనమండలి ప్రతిపక్ష నేత,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి,మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ లతో కలిసి వినయ్ భాస్కర్ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులు ఇద్దరి ఫీజులు చెల్లించి వారికి రశీదులు అందజేశారు. దివ్యాంగులు నిర్వహించిన కేసీఆర్ జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ముమ్మాటికీ కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని,60 ఏండ్ల గోస తీర్చిన ఉద్యమ కెరటం కేసీఆర్ అని అన్నారు. 14 ఏండ్ల స్వరాష్ట్ర పోరాటం,10 ఏండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం అభివృద్ధి అందాయని దాస్యం వినయ్ భాస్కర్ తెలియజేశారు.

## కారుణ జన్మడు కేసీఆర్

**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా**
**బిఆర్ఎస్ యువ నాయకులు వనరి గారి శ్రీకాంత్**



నర్సాపూర్ (వాయిస్ టుడే) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ యువ నాయకులు వనరి గారి శ్రీకాంత్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కలను సాకారం చేసిన గొప్ప మహనీయుడు చంద్రశేఖర రావు అని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు అంతేకాకుండా ఎవరు ఎన్ని ఎత్తుగడలేసిన రాబోయే 2028లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.





## జేఈఈ మెయిన్స్‌లో
## " రేస్" విద్యార్థుల ప్రభంజనం!

**99.56 పర్సంటైల్ తో సత్తా చాటిన రేస్ విద్యార్థులు..**

**జాతీయస్థాయి టాపర్ ను అభినందించిన చైర్మన్ బాణాల వసంత రెడ్డి..**

కోదాడ, ఫిబ్రవరి 17(వాయిస్ టుడే ప్రతినిధి): జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో వరుసగా అద్భుతమైన ప్రతిభను కనబరిచి,. ఉత్తమ ర్యాంకులు సాధించారు. సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ (సెషన్-1) ఫలితాలలో అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో మెరుగైన స్కోరు సాధించారు. కళాశాలకు చెందిన ముక్కా చరణ్ సాయి గౌడ్ 99.56 పర్సంటేల్ సాధించాడు. ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత రెడ్డి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది మా సంస్థ నుండి గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ఎన్ఐటీ (NIT), ట్రిపుల్ ఐటీ (IIIT) వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో మరియు జేఈఈ అడ్వాన్స్ ప్రవేశాలకు అర్హత సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, ఒత్తిడి లేని వాతావరణంలో కాన్సెప్ట్ ఆధారిత బోధన అందించడం ద్వారా ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల కృషిని, అధ్యాపకుల అంకితభావాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐఐటీ స్థాయికి చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, సాంబశివరావు, సతీష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాన్ని సందర్శించి,శ్రద్ధాంజలి ఘటించిన
## నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



వేములపల్లి ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే): వేములపల్లి మండలం,కేంద్రంలో సమీప బంధువు మందడి సుధారాణి ఉదయం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. వారి నివాసంలో పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి,శ్రద్ధాంజలి ఘటించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఆయన వెంట న్యాయవాదులు ఉమా శంకర్ రెడ్డి, జిల్లేపల్లి శ్రీనివాస్,మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్పొరేట్ ఎస్‌డపిసి నందు 4 రోజుల ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 17: సింగరేణి వ్యాప్తముగా గల ఎస్‌డపిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా మంగళవారం నుండి 20.02.2026 వరకు కొత్తగూడెం ఎస్‌డపిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించే 54 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్‌డ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్‌డ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ తో పాటు డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ మరకత లింగేశ్వర దివ్య క్షేత్రంలో
## రాజ్యసభ ఎంపీ, టాలీవుడ్ సినీ రచయిత
## విజయేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు

**రోజురోజుకు పెరుగుతున్న వివిఐపీల తాకిడి**

చేవెళ్ల... ఫిబ్రవరి 17(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర దివ్య క్షేత్రం రాజ్యసభ ఎంపీ, టాలీవుడ్ సినీ రచయిత, డైరెక్టర్ రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఎంపీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పురాతన శివలింగాన్ని దర్శించుకోవడం ఎంతో ప్రశాంతంగా ఉందని, బ్రహ్మసూత్ర మరకత లింగం కలిగిన ఆలయాలు చాలా అరుదుగా ఉన్నాయని చెప్పారు. దేశంలో రెండే బ్రహ్మసూత్రం కలిగిన మరకత లింగాలు ఉన్నాయని, ఒకటి తమిళనాడు రాష్ట్రంలో, మరొకటి తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని చందిప్పలోనే ఉందని చెప్పారు. రోజురోజుకు మరకత శివాలయానికి వివిఐపీల తాకిడి బాగా పెరుగుతుందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఉన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శిల్పి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక.రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పాలన వరకు ప్రతి దశలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధ్యమే కాదన్నారు.తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం అందించిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని అన్నారు.అలాగే రైతుబంధు, మిషన్ భగీరథ, ఆరోగ్యశ్రీ విస్తరణ, గురుకుల పాఠశాలల స్థాపన వంటి సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లిన నాయకుడిగా కేసీఆర్ ఎప్పటికీ గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాల వికాస ఆధ్వర్యంలో
## వికాస పిల్లల జన్మదిన వేడుకలు

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక వైశ్యభవన్ లో బాలవికాస జానవికాస ఆధ్వర్యంలో మహిళ మహాసభ వికాస పిల్లల జన్మదిన వేడుకల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం గురించి, వారి ఆర్థిక పరిస్థితి గురుంచి వివరించారు. వికాస పిల్లల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస రాష్ట్ర అధ్యక్షులు కేడం లింగమూర్తి, మాట్లాడుతూ బాలవికాస వ్యవస్థాపకులు బాలక్క ఆధ్వర్యంలో ఎన్నో వాటర్ ఫ్లాట్లు, సేంద్రియ వ్యవసాయం,ఎంతో మంది పిల్లలకు చదువులు చదువు పిస్తునమన్నారు. ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,కాన్సిలర్లు పూదరి వరప్రసాద్, చిన్నవేణి అనూష, సావుల మంజుల మాలపల్లి సర్పంచ్ వెన్న స్వర్ణలత కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్, వెన్న రాజు, చిన్నవేణి విద్యాసాగర్ బాలవికాస సంస్థ అభివృద్ధి పథకము ప్రాజెక్టు కో ఆర్డినేటర్ జ్యోతి, ఫీల్డ్ కో ఆర్డినేటర్లు పిల్లి జ్యోతి, అలమల్ల నిర్మల, తలపాక శ్రీమతి పెద్ద ఎత్తున మహిళలు అనాధ పిల్లలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**నాగారం ఉపసర్పంచ్ మీసాల నరసింహులు**



నర్సాపూర్ (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు నాగారం గ్రామంలో నాగారం ఉపసర్పంచ్ మీసాల నర్సింలు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నర్సింలు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమాన్ని నడిపి తెలంగాణను సాధించి జాతిపితగా ప్రజల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించు కున్నారని, రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతిని సాధించింది. కేసీఆర్ పాలనలోనే 2028లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ పాలన వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీ‌శ్రీ పర్వతాపూర్ మైసమ్మ
## 17వ వారికోత్సవం ఎమ్మెల్యేకు ఆహ్వానం



మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే) : జడ్చర్ల/నవాబు పేట్ కాకర్లపాడు గ్రామం పర్వతాపూర్ మంగళవారం మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, కి శ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ దేవస్థానంలో ఫిబ్రవరి 21. 22. తేదీలో జరగబోయే వార్షికోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైసమ్మ ఈవో నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు మైనుద్దీన్, నారాయణరెడ్డి, అంకం గోపాల్, డైరెక్టర్ నరసింహులు, బాలయ్య, గొర్ల గోపాల్, గిలిగాని రాజు,కుశలయ్య తదితరులు పాల్గొన్నారు.



## జహీరాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**ఝరాసంగంలో. కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

ఝరాసంగం, ఫిబ్రవరి17 (వాయిస్ టుడే): జహీరాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ ఘనంగా కైవసం చేసుకోవడంతో, ఝరాసంగం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. సంబరాలు జరుపుకున్నాయి. కాంగ్రెస్ కైవసం చేసుకున్న మున్సిపాలిటీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బొప్పనపల్లి సర్పంచ్ అమృత్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, పెంటయ్య, గాలయ్య, అష్రాఫ్ అలీ, రాజేందర్ సింగ్, మల్లికార్జున్ పాటిల్, ఎండి. ఇస్మాయిల్, చంద్రప్ప, రాజ్ మొహమ్మద్, ఎండి. మౌలానా, ఎండి. ఇస్రాహుల్ హక్, ఎండి. ఆసిఫ్, ఎండి. అలీమ్, షేక్ ఖయ్యూం, సిహెచ్. దత్తు, ఎండి. సబిల్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పురపీఠం కాంగ్రెస్ కైవసం

**జహిరాబాద్ మునిసిపల్ చైర్మన్ యూనుస్, వైస్ చైర్మన్. కొత్తకాపు.శిరీషా రెడ్డి**



ఝరాసంగం (వాయిస్ టుడే): జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్‌గా యూనుస్, వైస్ చైర్ పర్సన్‌గా కొత్తకాపు శిరీషా రెడ్డి ఎన్నికయ్యారు. ?ముగ్గురు స్వతంత్రులు, ఇద్దరు ఎంఐఎం అభ్యర్థుల మద్దతుతో మున్సిపాలిటీని హస్తం పార్టీ దక్కించుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎంపీ సురేష్ షెట్కార్ ఓటు వేశారు.

Printed by Published by : Kotha Laxman on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar,Editor: Kotha Laxman.





# కళ్యాణం... కడు రమణీయం..

# శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ఝరాసంగం (వాయిస్ టుడే): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని పచ్చటి అరటి చెట్లు, మామిడి ఆకుల తోరణాలతో అందంగా అలంకరించగా, కళ్యాణ మహోత్సవం భక్తులకు కన్నుల పండుగగా నిలిచింది. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గణపతి పూజతో పాటు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు,



అభిషేకాలు, అర్చనలు చేపట్టగా, ఆలయం అంతా "ఓం నమశ్శివాయ" నామస్మరణతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలి వచ్చారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు పసుపు, కుంకుమ, తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, పాలక మండలి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.







## బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ఫిబ్రవరి 17(వాయిస్ టుడే): బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్చంద సంస్థ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కోసం ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని, బాల్య వివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం,శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు.బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్చందా సంస్థ డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, భూపాలపల్లి కో ఆర్డినేటర్ తిరుపతి, ఒంటెల కరుణాకర్ రెడ్డి,బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ కమ్యూనిటీ మొబిలైజర్లు లత,శ్యామల,లహరి, కోమలత, శ్రీలత,ప్రభా లత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు

### బీజేపీకి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు: డిప్యూటీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, ఫిబ్రవరి 17(వాయిస్ టుడే): నగరపాలక సంస్థలో అత్యధిక స్థానాల్లో బీజేపి పార్టీని గెలిపించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టిన నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్‌లోని గోదాంగడ్డ ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విజయానికి కారణమైన మా నాయకులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పోటిచేసే అవకాశం కల్పించిన బీజేపి అధిష్టాన పెద్దలకు,రాష్ట్ర అధ్యక్షులు రాంచంధర్ రావు, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, మా గెలుపు కోసం కష్టపడి పనిచేసిన భారతీయ జనతా పార్టీ శ్రేణులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా మేయర్‌గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థ ఆద్వర్యంలో తప్పకుండా ప్రజల శ్రేయస్సుకోసం మంచి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థ ను ఒక ఆదర్శవంతమైన కార్పోరేషన్ గా మార్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన మాటను, రుణాన్ని తీర్చుతునే బాధ్యత మాపై ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కరీంనగర్ కార్పోరేషన్ లో కమలం వికసించేలా ఓటు వేసి మాకు అధికారం కట్టబెట్టిన ప్రజలకు మంచి చేసే బాధ్యత మాపై ఉందని, ప్రజలు మాకు మంచి జరిగిందని సంతృప్తి చెందేలా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. మేజారిటీ 30 స్థానాలు బీజేపి గెలిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహారించిన తీరు చూస్తుంటే ప్రజలు అసహించుకునేలా ఉందని మండి పడ్డారు. గెలిచింది 14 స్థానాలకు నలుగురు మంత్రులు, ఎమ్మెల్యే లు కరీంనగర్ ప్రజలు ఇచ్చిన తీర్పును వక్రీకరించే ప్రయత్నం చేశారని మండి పడ్డారు. ప్రజా స్వామ్యంలో ప్రజల తీర్పును అపహాస్యం చేసే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం అన్నారు. ప్రజలంతా,భగవంతుడు మా పక్షాణ ఉన్నడు కాబట్టి కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలు ఫలించలేవని అన్నారు.14 స్థానాలు గెలిచినా మేయర్ ఎందుకు కాకూడదని ఓ మంత్రి స్థాయి నాయకులు మాట్లాడటం చాలా సిగ్గు చేటన్నారు. మిగితా పార్టీల్లో గెలిచిన సభ్యులను ఎన్నో ప్రలోభాలకు గురి చేసి భారతీయ జనతా పార్టీకి అడ్డుకట్ట వేసే ప్రయత్నం ప్రజలంతా చూశారని అన్నారు.చాలా మంది ప్రజలు కంటికి నిద్రలేకుండా,రెండు రోజుల పాటు బీజేపి ని అడ్డుకునే ప్రయత్నం చేయడం చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఎత్తుగడలు వేసినా వారి ప్రయత్నం విఫలం కావడం ప్రజల అభిష్టం మేరకే అని పేర్కొన్నారు. మా పై నమ్మకంతో మాటు ఓటు వేసిన ప్రజలకు నీతి న్యాయవంతమైన పాలనతో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తామని తెలిపారు.మా మేయర్ తో సహా మా పాలకవర్గం మొత్తం ప్రజల సేవలో ఉంటామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ లో కొంత మంది కొత్త బిచ్చగాళ్లు, పొద్దు ఎరగనట్టు వ్యవహారిస్తున్నారని, రాజేంధర్ రావు అనే కొత్త బిచ్చగాడు కరీంనగర్ లో ఉన్నాడని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ నాయకులే ఎన్ని రకాలుగా హెచ్చరించినా ఆయన బుద్ధి మారడం లేదని అన్నారు.రాజేంధర్ రావు ఏ నాడు ప్రజల మద్యలో లేని నాయకుడు ప్రజలతో సంబంధాలు లేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ని భూస్థాపితం చేసే చేష్టలు చేస్తున్నారని మండి పడ్డారు.

## పోరాటల గడ్డపై ఉద్భవించిన వీర పుత్రుడు

### స్వరాష్ట్ర సాధనలో అలుపెరుగనిపోరాటం చేసిన ఉద్యమ వీరుడు

### మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు



కరీంనగర్, ఫిబ్రవరి 17(వాయిస్ టుడే):కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో సంబరాలను నిర్వహించారు.భారీ కేక్ కట్ చేసి స్థానికులకు బాటసారులకు పూల మొక్కలతో పాటు మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ వ్యూహకర్త, బంగారు తెలంగాణ రూపశిల్పి, అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. మళ్లీ వారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ- శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు,బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం నాయకులు, డివిజన్ ఇంచార్జీలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.



## ఘనంగా మహా నేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

### పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఝరాసంగం మండల. బిఆర్ఎస్ నాయకులు

ఝరాసంగం (వాయిస్ టుడే) : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను ఝరాసంగం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక క్షేత్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ముఖ్య విశేషాలు: దేవాలయంలో ప్రత్యేక పూజలు: కేసీఆర్ నిండు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజా సేవలో ముందుకు సాగాలని కోరుకుంటూ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ?కేక్ కటింగ్: పూజా కార్యక్రమాల అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మరియు పార్టీ నాయకులు బి. సంగమేశ్వర్ పాటిల్, నాగన్న పాటిల్, శ్రీను పాటిల్, ఎజాస్ బాబా.సహా పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ మున్సిపాలిటీలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

### చైర్మన్‌గా దొంతగాని శ్రీనివాస్ గౌడ్


### వైస్ చైర్మన్‌గా తన్నీరు మల్లికార్జున్ రావు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మున్సిపల్ నూతన చైర్మన్‌గా దొంతగా ని శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక కాగా వైస్ చైర్మన్‌గా తన్నీరు మల్లికార్జున్ రావు ఎన్నికయ్యారు హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 28 వార్డులకు ఒక వార్డు ఏకగ్రీవం కాగా కాంగ్రెస్ 19 వార్డులు గెలుచుకోగా 3, వార్డు లు ఇండిపెండెంట్ (స్వతంత్ర) అభ్యర్థులు గెలుచుకోగా 4, వార్డులు బిఆర్ఎస్ 2, వార్డులు సిపిఐ సిపిఎం గెలుచుకున్నాయి. హుజూర్ నగర్ మున్సిపల్ పీఠాన్ని 19 వార్డులు గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.

## మున్సిపల్ ఎన్నికల్లో నన్ను ఆదరించి గెలిపించిన నా వార్డు ప్రజలకు రుణపడి ఉంటా

### కౌన్సిలర్ వల్లపు దాస్ కృష్ణ



హుజూర్ నగర్ ఫిబ్రవరి 17 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ 19 వ వార్డు నుంచి ఈనెల11,వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ (స్వతంత్ర) కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన వల్లపు దాస్ కృష్ణను నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో వార్డు ప్రజలు శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నన్ను అభిమానించి ఆదరించి ఓట్లేసి కౌన్సిలర్గా గెలిపించిన నా వార్డు ప్రజలందరికీ రుణపడి ఉంటానని వారికి ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలను ప్రతిపేదవారికి అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి: కలెక్టర్ గరిమ అగర్వాల్



కోనరావుపేట, ఫిబ్రవరి 17 ( వాయిస్ టుడే) : కోనరావుపేట మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇన్చార్జ్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు. మర్రిమడ్ల, నిమ్మపల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను మంగళవారం ఆమె పరిశీలించారు. మండలంలో మంజూరైన 577 ఇళ్లకు గాను, ఇప్పటివరకు 460 ఇళ్లకు మార్కింగ్ పూర్తి చేసి, 401 ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్లను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు.



## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఇన్చార్జ్ కలెక్టర్

కోనరావుపేట, ఫిబ్రవరి 17 ( వాయిస్ టుడే): కోనరావుపేట మండలంలోని విద్యాలయంలో మధ్యాహ్న భోజన తయారీని ఇన్చార్జ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం వడ్డిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం, కోడిగుడ్లు, కూరగాయల నిల్వలను పరిశీలించి, గడువు ముగిసిన పదార్థాలు వాడకూడదని ఆదేశించారు. కిచెన్, స్టోర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ పాల్గొన్నారు.